


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

గురువారం | 28 డిసెంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 67

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ విదియ పూర్తి, పునర్వసు రా 12.33, వర్జ్యం. ఉ.11.49 నుంచి 1.31 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.05 నుంచి 10.49 వరకు తిరిగి మ.2.28 నుంచి 3.12 వరకు

## మంగళగిరి నుంచే

# పోటీ చేస్తా

● పేటీఎం బ్యాచ్ ప్రచారం నమ్మొద్దు ● గ్రూపు రాజకీయాలు వద్దు ● మళ్లీ మంగళగిరి నుంచే పోటీ చేస్తావా? అని చంద్రబాబు అడిగారు ● మంగళగిరిలో నారా లోకేశ్ పర్యటన ● నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి హాజరు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బుధవారం తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో కీలక సమావేశం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ విస్తృాఎత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. విస్తృాఎతస్థాయి సమావేశానికి విచ్చేసిన నా ప్రాణ సమానమైన మంగళగిరి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు. మంగళగిరి ప్రజలది మంచి మనసు. మంగళగిరి మినీ ఆంధ్రప్రదేశ్ వంటిది.



2 లో




3 లో


## ఆరు గ్యారెంటీల పోస్టర్

# విడుదల

● ప్రజల వద్దకే పాలన ● ప్రజల్ని ప్రభుత్వం దగ్గరకు రప్పించకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్తోంది ● నిస్సహాయులకు సహాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం ● గతంలో గడీల పాలన కొనసాగింది ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



2 లో

● వరుసగా నాలుగో రోజూ లాభాలు ● సెన్సెక్స్ 701 పాయింట్లు, నిఫ్టీ 213 పాయింట్ల చొప్పున లాభం

## ఆర్మీ జోలికి వస్తే ఊరుకోం

● ఇది ప్రతి భారతీయుడి భావన ఇదే ● జమ్మూలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



5 లో

## 29 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తాం



2 లో

● ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ హెచ్చరిక ● చికిత్సలకు తగ్గట్లు ఫీజుల చెల్లింపుల్లో జాప్యం ● ప్యాకేజీ ధరలను పెంచకపోవడంపై ఆగ్రహం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇండియా కూటమితో

# దేశానికి ముప్పు

● కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతృత్వంలోని కూటమితో దేశ సమగ్రతకు ముప్పు ● దేశప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది ● కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి బహిరంగ ప్రకటన ● కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి అహంకారాన్ని ఆదిలోనే అడ్డుకోవాలి ● రాబోయే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలి ● కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి



3 లో

సనాతన ధర్మానికి, హిందుత్వం, హిందీ మాట్లాడే ప్రజలకు కాంగ్రెస్ నేతృాఎత్వంలోని పనికిరాని కూటమి రోజు రోజుకూ ప్రమాదంగా మారుతోందనే విషయాన్ని దేశప్రజలు గమనించాలనీ కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి అన్నారు. మొదట్నుంచీ అవకాశం దొరికినపుడల్లా భారతదేశ సమైక్యతను అస్థిర పరిచేందుకు కాంగ్రెస్ నేతృాఎత్వంలోని కూటమి ప్రయత్నిస్తూనే ఉంది.

## ఎన్నికల వివాదం వేళ..

# రెజ్లర్లతో రాహుల్ గాంధీ భేటీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం ఉదయం రెజ్లర్ల తో భేటీ అయ్యారు. ఆయనతో సమావేశమైన వారిలో ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియా వేధించినట్లు ఆరోపణలు, ఆ తర్వాత ఎన్నికల వ్యవహారంతో భారత రెజ్లింగ్ సమాఖ్య చుట్టూ వివాదాలు ముసురుకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై పునియా మీడియాతో మాట్లాడారు.



6 లో

## అంతా ఇంతే!




వాళ్ల పార్టీలో అసంతృప్తులు ఎక్కువయ్యారని ఒప్పుకుంటున్నారు

## కేంద్ర పథకాలకు

# రాష్ట్ర స్టిక్కర్లు

● ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవుల ధ్వంసం
● ప్రభుత్వం విధ్వంసంతో ప్రారంభమై అవినీతిలో కూరుకుపోయింది
● ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



2 లో

కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు వేసుకుంటోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు.

## బీసీలను ఎదగనివ్వరా..?



3 లో

● ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్‌ను వెంటనే విడుదల చేయాలి ● ఆయన అరెస్టును తీవ్రంగా ఖండించిన 21 బీసీ సంఘాలు ● సీఎం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

## షర్మిలకు కాంగ్రెస్

# హైకమాండ్ పిలుపు

● వైసీపీతోనే యుద్ధం ! ● జగన్ ఓటమే షర్మిల లక్ష్యం ● వై నాట్ ఏపీ? : రంగంలోకి రాహుల్ గాంధీ ● రేవంత్ షాకింగ్ నిర్ణయం ● జగన్ మైండ్ బ్లాక్ ● పార్టీ విలీనానికి సర్వం సిద్ధం ? ● నేడో రేపో ఢిల్లీ వెళ్లనున్న వైఎస్ షర్మిల

జగనన్న వదిలిన బాణం ఇప్పుడు రివర్స్ అయిందా? జగన్ వదిలిన బాణం ఇప్పుడు తిరిగి ఆయనే లక్ష్యంగా దూసుకొస్తోందా? అప్పుడు అన్న గెలుపు కోసం చెమటోడ్చిన చెల్లెమ్మ ఇప్పుడు ఆ అన్న ఓటమి కోసమే కంకణం కట్టుకున్నారా? అంటే రాజకీయవర్గాల నుంచీ, విశ్లేషకుల నుంచే కాదు.. సామాన్య జనం నుంచి కూడా అవుననే సమాధానం వస్తోంది.



2 లో

# రాష్ట్ర భవిష్యత్తులో జనసేనది కీలక భూమిక



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు జనసేన పార్టీ లక్ష్యం. ఉన్నతమైన దశలో రాష్ట్రాన్ని నిలబెట్టే ప్రక్రియలో జనసేన పార్టీ కీలక భూమిక పోషిస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నం నగరానికి చెందిన వైసీపీ ఎమ్మెల్సీ చెన్నుబోయిన వంశీకృష్ణ యాదవ్ బుధవారం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వంశీకృష్ణ యాదవ్ ను పవన్ కళ్యాణ్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన అనుచరులకు పవన్ కళ్యాణ్ పార్టీ కండువాలు వేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ఉత్తరాంధ్ర అభివృద్ధి బాగుంటుందని భావించి చాలా మంది నాయకులు ఆ పార్టీలోకి వెళ్లారు. వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అర్థం చేసుకొని మళ్లీ తిరిగి వస్తున్నారు. ఉత్తరాంధ్రలో జనసేన పార్టీ బలోపేతం అవుతోంది. వంశీకృష్ణ ప్రజా రాజ్యంలో ఉన్నప్పుడు యువరాజ్యం విభాగం తరఫున నాతోపాటు రాజకీయ ప్రయాణం చేశారు. ఇప్పుడు ఆయన జనసేనలోకి రావడం సొంత ఇంటిలోకి రావడం లాంటిది. యువరాజ్యంలో కీలకంగా పని చేసిన ఎందరో నాయకులు రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక నాయకులుగా ఎదిగారు. వంశీకృష్ణ ని కూడా కేవలం ఒక నియోజకవర్గానికి సంబంధించిన నాయకుడిగా చూడటం లేదు. ఆయన రాష్ట్ర నాయకుడిగా ఎదగాలి. వంశీకృష్ణ పార్టీలోకి వస్తున్న సమయంలో ఆయన వైసీపీ మీద ఎలాంటి ఇతర వ్యాఖ్యలు చేయకుండానే, జనసేన పార్టీ భావజాలం నచ్చడంతోనే పార్టీలోకి వస్తున్నట్లు చెప్పడం నన్ను ఆకట్టుకుంది. ఏ నమ్మకంతో జనసేనలోకి వంశీకృష్ణ వచ్చారో అలాంటి ప్రాధాన్యం ఆయనకు కచ్చితంగా దక్కుతుంది.

# మంగళగిరి నుంచే పోటీ

**● పేటీఎం బ్యాచ్ ప్రచారం నమ్మొద్దు ● గ్రూపు రాజకీయాలు వద్దు ● మళ్లీ మంగళగిరి నుంచే పోటీ చేస్తావా? అని చంద్రబాబు అడిగారు ● మంగళగిరిలో నారా లోకేశ్ పర్యటన ● నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి హాజరు**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బుధవారం తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో కీలక సమావేశం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన నా ప్రాణ సమానమైన మంగళగిరి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు. మంగళగిరి ప్రజలది మంచి మనసు. మంగళగిరి మినీ ఆంధ్రప్రదేశ్ వంటిది. రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలవారు మంగళగిరిలో నివసిస్తున్నారు. గతంలో గ్రామగ్రామానికి తిరిగి చేనేతలు, స్వర్ణకారులు, బీసీలు, దళితులు, ఎస్టీలు, మైనారిటీల సమస్యలను తెలుసుకున్నాను. యువగళం యాత్రలో అనేక సమస్యలు విన్నప్పుడు నాకు మంగళగిరి గుర్తుకు వచ్చేది. పాదయాత్రలో వారు చెప్పే సమస్యలన్నీ నేను మంగళగిరిలోనే తెలుసుకున్నానన్నారు. ప్రజలు దయచూపకపోయినా నేను నియోజకవర్గాన్ని వదిలి వెళ్లలేదు : 2019లో గతంలో టీడీపీ ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గంలో నేను పోటీచేశాను. ప్రజలు దయ చూపలేదు. ఆనాడు లోకేశ్ ఏమిటో ప్రజలు తెలుసుకోలేకపోయారు. ఎన్నికల్లో ఓడినా నేను నియోజకవర్గాన్ని వీడలేదు. గత నాలుగేళ్ల 9 నెలల్లో మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యాను. సొంత నిధులతో 27 సంక్షేమ కార్యక్రమాల అమలు చేశాను. అన్న క్యాంటీన్ల ద్వారా పేద వారి ఆకలి తీర్చాం. పెళ్లి కానుకలు అందచేశామన్నారు. స్వయం ఉపాధి కోసం తోపుడు బండ్లు అందించాం. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా మెషీన్లు అందించాం. ఎన్టీఆర్ సంజీవని ద్వారా ఉచితంగా వైద్యం, మందులు ఇస్తున్నాం, 'యువ' పేరుతో స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ అందిస్తున్నాం, 'జలధార' పేరుతో ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందిస్తున్నాం, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. యువత కోసం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం. వివిధ క్రీడాంశాల్లో టోర్నమెంట్లు నిర్వహిస్తున్నాం. దివ్యాంగుల కోసం ట్రై సైకిల్స్ ఇచ్చాం, రజక సోదరులకు ఇస్త్రీ బండ్లు అందించాం, స్వర్ణకారులకు లక్ష్మీ నరసింహ స్వర్ణకార సహకార సంఘం ఏర్పాటు చేశాం. పురోహితులు, పాస్టర్లు, ఇమామ్ లకు పండుగ కానుకలు ఇస్తున్నాం. రోడ్లు రిపేర్ చేశాం, కొన్ని రోడ్లు వేశామన్నారు. నాయి బ్రాహ్మణులకు సెలూన్ చైర్స్ అందించాం, కార్మికుల కోసం వెల్డింగ్ మెషీన్స్ అందించాం. కోవిడ్ సమయంలో వైద్య సహాయం అందించాం. టీడీపీ కార్యకర్తలకు ఆర్థిక సాయం అందించాం. ఆర్ఎంపీ డాక్టర్లకు వైద్య పరికరాలు అందించాం. వేసవిలో చలి వేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశాం. దళిత బిడ్డల పెళ్లికి తాళిబొట్లు అందిస్తున్నాం, చేనేత కార్మికులకు రాట్నాలు అందించామని తెలిపారు.

మంగళగిరి ప్రజలు నాలో కసి పెంచారు : ఓడినవుడు చాలామంది నన్ను ఎగతాళి చేశారు. మళ్లీ మంగళగిరి నుంచే పోటీచేయాలనుకుంటున్నావా అని చంద్రబాబు అడిగారు. మంగళగిరి ప్రజలు నాలో కసి పెంచారు, తగ్గేదే లేదని చెప్పాను. గత నాలుగేళ్ల 9 నెలలుగా వైసీపీ ప్రభుత్వం మంగళగిరికి చేసింది గుండుసున్నా. రెండుసార్లు వైసీపీని గెలిపించారు. అలాంటప్పుడు మంగళగిరి అభివృద్ధి ఎలా ఉండాలి? ఇప్పుడు ఎమ్మెల్యేనే మారిపోయే పరిస్థితి వచ్చింది. ఆర్కే ఎమ్మెల్యేగా రాజీనామా చేశాక మీడియా మిత్రులతో మాట్లాడుతూ మా సీఎం మంగళగిరి ప్రజలను మోసం చేశారని చెప్పారు. ఆర్కేను గెలిపిస్తే మంత్రిని చేస్తానని మాటతప్పి, మడమ తిప్పారు. ప్రత్యేక నిధులు కేటాయిస్తానని చెప్పి నయాపైసా కేటాయించలేదు. ఇప్పుడు ఆర్కే గారే జగన్ పని అయిపోయిందని చెప్పారు. ఇక వంద రోజులు మాత్రమే మిగిలుంది : ఇక మనముందు ఉన్నది కేవలం వందరోజులు మాత్రమే. నియోజకవర్గంలోని పెద్దల వద్దకువెళ్లి కలుస్తున్నాను. సమయాన్ని బట్టి అందరినీ కలుస్తా. నాయకులకు ఇగోలు వద్దు.

# కేంద్ర పథకాలకు రాష్ట్ర స్టిక్కర్లు



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు వేసుకుంటోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరించిందని, అప్పుడు చంద్రన్న స్టిక్కర్లు వేసుకున్నారని, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం కూడా జగనన్న స్టిక్కర్లు వేసుకుంటోందని విమర్శించారు. అందుకే కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రధాని పేరు, ఫొటో పెట్టకపోతే నిధులు నిలిపివేస్తామని కేంద్రం ప్రకటించిందని పురందేశ్వరి వెల్లడించారు. ఆయా పథకాలను కేంద్రం అమలు చేస్తోందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని, అయితే ప్రజల్లో దీనిపై అవగాహన పెరిగిందని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి మాట్లాడుతూ కేంద్రం నిధులు ఇస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు చంద్రన్న నేడు జగనన్న పేర్లు తో స్టిక్కర్ లు వేసుకున్నారు. కేంద్రప్రభుత్వం సీరియస్ గా చెప్పదలుచుకున్నది.కేంద్ర పథకాలకు పేర్లు మారిస్తే కుదరదని తేల్చి చెప్పడం జరిగింది. కేంద్రం తనవంతు సాయంగా ప్రతి జిల్లాకు సహాయం అందించింది. రాజమండ్రిలో మెడికల్ కాలేజీ, ఈఎస్ఐ హాస్పిటల్, మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మిస్తున్నది కేంద్ర ప్రభుత్వమే. కేంద్రం జలజీవన్ మిషన్ కింద 6000 కుళాయి కనెక్షన్లు ఇచ్చింది. టూరిజం పెంపొందించేందుకు రాజమండ్రి నుంచి లంబసింగి హైవే వేస్తున్నాం. కేంద్రం ఇచ్చిన డబ్బులను జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పంచుతున్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఘోరంగా ఉంది. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ పర్యటిస్తా : ఈ ప్రభుత్వం విధ్వంసంతో ప్రారంభమై అవినీతిలో కూరుకుపోయింది. ఈ రకమైన ప్రభుత్వం మనకు అవసరమా అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మాకు సేవ చేసే భాగ్యం ప్రజలు కల్పించాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి ఆయా జిల్లాలో ఉన్న రాజకీయ పరిస్థితులు సమీకరణాలను తెలుసుకుంటానన్నారు. ప్రైవేటు ఆసుపత్రులన్నీ ఆరోగ్యశ్రీని అనుమతించడం లేదని, కేంద్రం పెట్టిన ఆయుష్మాన్ భవ అన్ని ఆసుపత్రుల్లో అమలవుతుందన్నారు. ఆయుష్మాన్ భవ కార్డు ద్వారా ప్రతి పేదవాడికి ఐదు లక్షలు ఖర్చు పెడుతుందని, దేశంలో ఎక్కడైనా వైద్యం అందుతుందని, వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలకు ప్రచారం తో పాటు లబ్ది దారులు ను ఎంపిక కూడా అదే సమయంలో చేయడం జరుగుతుందన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె ఉద్ధృతం

**● ఎమ్మెల్యే ఇళ్ల ముట్టడికి యత్నం ● అడ్డుకుంటున్న పోలీసు యంత్రాంగం**



అమరావతి... ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీల పోరు ఉధృతంగా సాగుతుంది. ఏపీలో నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ సంఘాలు తమ పోరాటాన్ని ఉధృతం చేశాయి. ఇప్పట్లో వేతనాలు పెంచేది లేదని జగన్ సర్కార్ తేల్చి చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కార్యాలయాలు, ఇళ్లను ముట్టడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తున్నారు. దీంతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఎమ్మెల్యేల ఇంటి వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి.. నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆందోళనల్లో భాగంగా ఏలూరులో మాజీ డిప్యూటీ సీఎం ఆళ్లనాని ఇంటి వద్ద పోలీసులకు అంగన్‌వాడీలకు మధ్య వాగ్వాదం నెలకొంది. విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాలయాన్ని అంగన్వాడీ కార్యకర్తలు ముట్టడించారు. నెల్లూరు జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు ఐసీడీఎస్ కార్యాలయం నుంచి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఇంటి వరకు ర్యాలీగా వెళ్లారు. తర్వాత మంత్రి ఇంటి ముందు నిరసన చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంటిని ముట్టడించడాని అంగన్వాడీ కార్యకర్తలు ఆమె నివాసం వైపు వెళ్తుండగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఇంటిని ముట్టడించి తమ డిమాండ్ లు తీర్చాలని నినాదాలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో అంగన్వాడీలు ఎమ్మెల్యే ఉదయభాను ఇంటి ముట్టడికి ప్రయత్నించారు. పోలీసులు వెంటనే వారిని నిలువరించారు. ఈ సందర్భంలో పోలీసులకి అంగన్వాడీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో మహిళ స్పృహ తప్పి పడిపోయింది. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటి ముట్టడికి అంగన్వాడీలు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు పోలీసులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# యుద్ధాల వల్ల కొన్ని తరాలు నాశనమవుతాయి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : యుద్ధాల వల్ల కొన్ని తరాలు నాశనమవుతాయని, అందుకే యుద్ధం కోరే దేశాలపై మనం అప్రమత్తంగా వుండాలని నోబెల్ పీస్ ప్రైజ్ సెలక్షన్ కమిటీ మెంబర్, ప్రపంచశాంతి దూత డాక్టర్ బాలకృష్ణ కుర్వే అన్నారు. బుధవారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో నవభారత్ నిర్మాణ సంఘం-గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైటర్స్ మీట్, కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ కుర్వే మాట్లాడుతూ ఇండియా మొత్తం తిరిగి శాంతి ఉద్యమాన్ని మేం 30 యేళ్ళుగా కొనసాగిస్తున్నామన్నారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న ఎన్నో రకాల ఆయుధాలలో కీలక పాత్ర పోషిస్తున్నవి మానవ మందుపాతరలేనన్నారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న చిన్నతరహా మారణాయుధాలలో ఇవి పెద్దన్నలు అని చెప్పుకోవచ్చన్నారు. కంబోడియా, వియత్నాం, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ వంటి యుద్ధాలు జరిగిన దేశాల్లో విపరీతమైన నష్టాన్ని కలిగించాయన్నారు. మానవుల కంటే జంతువులు వీటిపై కాలు మోపిన వెంటనే గాయపడటమో, చనిపోవటమే జరుగుతుందన్నారు. మందుపాతరలు పాతిపెట్టే ఖర్చుకంటే వాటిని వెలికితీసే ఖర్చు ఎక్కువగా వుంటుందన్నారు. మందుపాతరలు వెలికి తీసే ప్రయత్నంలో అంతర్జాతీయ మరియు ఐక్యరాజ్య సమితి సభ్యులు గాయపడటం, మరణించడం కూడా జరుగుతుందన్నారు. కాబట్టి వీనిని నిషేధించాలని 1994లో కెనడ దేశ రాజధాని హటోవా మరియు అన్ని దేశాలు కలిపి ఒక తీర్మానాన్ని ఆమోదించాయని. మానవ మందుపాతరలు నిషేధించాలని, వాటి నిలువలను కూడా నిర్మూలించాలని దాదావు 164 దేశాలు సంతకాలు చేశాయన్నారు. అసలు విషయమేమిటంటే పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా ఈ ఒప్పందంపై సంతకం చేయలేదన్నారు. సరిహద్దుల సమస్యల కారణంగా, టెర్రరిస్టులు, చొరబాటు దారులు కారణంగా భారతదేశం కూడా సంతకం చేయలేదని ఆయన వివరించారు. నవభారత్ నిర్మాణ సంఘం ఛైర్మన్ సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ- శాంతికాముకులు, కొన్ని శాంతి కోరే దేశాలు, స్వచ్ఛంద సంస్థల 30 సంవత్సరాల కృషి వల్ల నేడు మందుపాతరలు లేకుండా పోయాయని, కానీ క్లస్టర్ మునిషన్స్ (సామూహిక బాంబులు) నేటికీ కొన్ని దేశాలు వినియోగిస్తున్నాయని అన్నారు. వీటిని తక్షణమే నిషేధించాలని శాంతికాముకులుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు ఇక్కడ కవి సమ్మేళనం ఏర్పాటు చేశామన్నారు. గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఘంటా విజయ్ కుమార్ , నవమల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకటరమణ, సింగర్ సత్యస్వాతి, 64 కళలు డాట్కామ్ ఎడిటర్ కళాసాగర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సాహితీవేత్త పంతుల వెంకటేశ్వరరావు సమన్వయం చేశారు.

# 29 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తాం

**● ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ హెచ్చరిక ● చికిత్సలకు తగ్గట్లు ఫీజుల చెల్లింపుల్లో జాప్యం ● ప్యాకేజీ ధరలను పెంచకపోవడంపై ఆగ్రహం**




అమరావతి: రోగులకు అందించిన చికిత్సలకు తగ్గట్లు ఫీజుల చెల్లింపుల్లో జాప్యాన్ని, ప్యాకేజీ ధరలను పెంచకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 29వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ ట్రస్టు కింద కొత్త కేసులను చూసేది లేదని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశా) వెల్లడించింది. న్యాయపరమైన తమ డిమాండ్లను ఆమోదించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వంలో కనిపించకపోవడంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ప్రకటించింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద కూడా వైద్య సేవలు అందించలేమని పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మా డిమాండ్ల పరిష్కారం కోసం ఈ ఏడాది జూన్, నవంబరు మాసాల్లో సేవలు నిలిపివేస్తామని ఆశా ప్రకటించిన తరవాత చర్చలు జరిపి ఈ సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు రోగులకు ప్రైవేటు ఆసుపత్రులు యథావిధిగా సేవలు కొనసాగించాయి. గత నెలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేనందున ఈ నెల 29 నుంచి వైద్యసేవలు నిలిపివేయాలని నిర్ణయించాం. ఈ మేరకు లేఖను 22వ తేదీన ప్రభుత్వానికి అందజేశాం అని ఆశా ప్రకటించింది

**రూ. 1,000 కోట్ల బకాయిలు**

ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,000 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వంతో నవంబరులో జరిగిన చర్చల సందర్భంగా డిసెంబరు నెలాఖరులోగా పూర్తిస్థాయిలో చెల్లిస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదు. 2013 నుంచి చికిత్సల ప్యాకేజీ ధరలను పెంచలేదు. పెంపు కోసం అసోసియేషన్ తరఫున పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు. కుటుంబ వార్షిక చికిత్స పరిమితి ప్రస్తుతం రూ. 5 లక్షలు ఉండగా రూ. 25 లక్షలకు పెంచారు. పెంపు నిర్ణయం ప్రైవేటు ఆసుపత్రులపై ఆర్థిక భారాన్ని పెంచింది. ఆయుష్మాన్ భారత్ కింద నిర్ణయించిన ధరలను పరిగణనలోకి తీసుకుని ఇటీవల ప్యాకేజీ ధరలను 10శాతం తగ్గించారు. 70శాతం ప్యాకేజీ ధరల్లో మార్పు చేయలేదు. మిగిలిన ప్యాకేజీల ధరల పెంపు 2.5 శాతం మేర పెరిగింది. ఈ చర్యలతో ఆసుపత్రులకు ఆర్థికంగా జరిగిన ప్రయోజనం శూన్యం. ఈ పరిస్థితుల్లో వైద్య సేవల నిలిపివేత నిర్ణయం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనో..ఎన్నికలను దృష్టిలో పెట్టుకునో తీసుకున్నది కాదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నెల 29 నుంచి ఆరోగ్యశ్రీ కేసులను చూడకూడదు అని నిర్ణయించాం అని ఆశా ప్రకటించింది.

# షర్మిలకు కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు

**● వైసీపీతోనే యుద్ధం ! ● జగన్ ఓటమే షర్మిల లక్ష్యం ● వై నాట్ ఏపీ? : రంగంలోకి రాహుల్ గాంధీ ● రేవంత్ షాకింగ్ నిర్ణయం ● జగన్ మైండ్ బ్లాక్ ● పార్టీ విలీనానికి సర్వం సిద్ధం ? ● నేడో రేపో ఢిల్లీ వెళ్లనున్న వైఎస్ షర్మిల ● తెలంగాణకు బదులుగా ఇక ఏపీలోనే రాజకీయాలు చేసే చాన్స్ ● ఏపీ కాంగ్రెస్ నేతలతో హైకమాండ్ చర్చలు ● వైసీపీ వైపు వెళ్లిన కాంగ్రెస్ ఓటు బ్యాంక్ తిరిగి వస్తుందా ?**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగనన్న వదిలిన బాణం ఇప్పుడు రివర్స్ అయిందా? జగన్ వదిలిన బాణం ఇప్పుడు తిరిగి ఆయనే లక్ష్యంగా దూసుకొస్తోందా? అప్పుడు అన్న గెలువు కోసం చెమటోడ్చిన చెల్లెమ్మ ఇప్పుడు ఆ అన్న ఓటమి కోసమే కంకణం కట్టుకున్నారా? అంటే రాజకీయవర్గాల నుంచీ, విశ్లేషకుల నుంచే కాదు.. సామాన్య జనం నుంచి కూడా అవుననే సమాధానం వస్తోంది. అయితే ఎవరిలోనూ పాపం జగన్ అన్న సానుభూతి కనిపించడం లేకపోగా, హమ్మయ్య ఇప్పటికైనా వాస్తవం గ్రహించి సరైన దిశలో అడుగులు వేస్తున్నారంటూ షర్మిలకు మద్దతు కనిపిస్తోంది. ఏపీలో గత ఎన్నికలకు ముందు వైసీపీ తరఫున ప్రచారం చేసిన షర్మిల జగన్ జైల్లో ఉండగా ఆ పార్టీకి అన్నీ తానై ముందుకు నడిపించారు. అయితే ఇప్పుడు ఇలా మళ్ళీ ఎన్నికలు వచ్చే సమయానికి అదే షర్మిల గాఢంగా అదే జగన్ ఓటమిని కోరుకుంటున్నారు. తన అన్నను ముఖ్యమంత్రిగా చూడాలనుకున్న షర్మిల అదే అన్న ముఖ్యమంత్రిగా ఉండగానే పరాయి రాష్ట్రంలో రాజకీయ ఉనికి కోసం పోరాడాల్సి వచ్చింది. జగన్ అక్రమాస్తుల కేసులో 16 నెలల పాటు చంచల్‌గూడ జైల్లో ఉంటే సోదరుడి కోసం రాష్ట్రవ్యాప్తంగా షర్మిల కాళ్లరిగేలా పాదయాత్ర చేశారు. గొంతు చించుకుని పార్టీ కోసం ప్రచారం చేశారు. తీరా జగన్ అధికారంలోకి వచ్చాక మొత్తం సీన్ మారిపోయింది. షర్మిలను రాష్ట్రం నుంచి తెలంగాణకు తరిమేశారు. పోనీ అక్కడ సొంత కుంపటి పెట్టుకుని తన మానాన తాను వెడుతుంటే అక్కడా అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. షర్మిల విషయంలో జగన్ ఏరు దాటేదాకా అన్న సమేతలా వ్యవహరించారని జనం నమ్మారు. ఇప్పుడు వైఎస్ జగన్ వేరు.. వైఎస్ షర్మిల వేరు.అమరావతి... ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను ఆ పార్టీ హైకమాండ్ ఢిల్లీకి పిలిపించింది. గురువారం ఆమె ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. పార్టీ విలీనం, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై ఆమెతో కాంగ్రెస్ పెద్దలు చర్చించనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ బాధ్యతలు ఇవ్వడానికి హస్తం అధిష్టానం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే షర్మిల భర్త అనిల్ కుమార్ ఢిల్లీలో ఉన్నారు.

మరో వైపు ఏపీ కాంగ్రెస్ కొత్త ఇంచార్జ్ మాణిగం ఠాగూర్ తో సహా ఏపీ ముఖ్య నేతలంతా ఢిల్లీ వెళ్లారు. అధిష్టానంతో ఏపీ కాంగ్రెస్ నేతలు సమావేశం కానున్నారు. అధ్యక్షుడు ఖర్గే నేతృత్వంలో ఏపీ పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ఏపీ అసెంబ్లీ, లోకసభ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు, ఏపీలో పొత్తులపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీని పునరుత్తేజపరిచేలా నిర్ణయాలను అధిష్టానం తీసుకోనున్నట్లుగా చెబుతున్నారు.

షర్మిల తెలంగాణ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో తన పార్టీవి విలీనం చేయాలనుకున్నారు. ఈ అంశంపై డీకే శివకుమార్ సాయంతో హైకమాండ్ తో చర్చలు జరిపారు. ఓ సారి ఢిల్లీకి వెళ్లి సోనియాతో కూడా సమావేశం అయ్యారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత రావడంతో ఆగిపోయారు. తర్వాత ఆమెను తెలంగాణ రాజకీయాల్లో కంటే.. ఏపీ రాజకీయాల్లో పార్టీ బలోపేతం కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. షర్మిల వల్ల ఏపీలో పార్టీకి మేలు జరుగుతుందని సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ సంప్రదింపులు జరపడంతో ఏపీలో రాజకీయాలు చేసేందుకు అంగీకరించినట్లుగా తెలుస్తోంది.

ఏపీలో సీఎం జగన్ సొంత పార్టీ వైసీపీని పెట్టుకోవడంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అయింది. కాంగ్రెస్ కు సరైన నాయకుడు లేకపోవడంతో క్యాడర్ , లీడర్లు అంతా జగన్ వెంట వెళ్లిపోయారు. అప్పట్నుంచి నాయకత్వ సమస్య ఉంది. ఇప్పుడు షర్మిల రాకపోతే.. ఆ సమస్య తీరుతుందని .. కాంగ్రెస్ పార్టీని గతంలో ఆదరించిన వర్గాలన్నీ మళ్లీ కాంగ్రెస్ వైపు వస్తాయని నమ్ముతున్నారు. షర్మిల కూడా గట్టిగా తన రాజకీయ భవిష్యత్ కోసం ప్రయత్నించాలని.. ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని కోరుకుంటున్నారు.

# భిన్నాభిప్రాయాలే ప్రజాస్వామ్యానికి బలం



విశాఖపట్నం: కొత్తగా విడుదలయ్యే జాబితాలో ఓటు లేకపోతే మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ సూచించారు. విశాఖపట్నంలో బుధవారం సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ త్రిసభ్య కమిటీతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మగడ్డ మాట్లాడుతూ.. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అసహనం వ్యక్తం చేశారు. 5వ తేదీ కొత్త ఓటరు లిస్టు విడుదలవుతుంది. అందులో ఓటు లేకపోతే.. తిరిగి ఓటు నమోదు చేసుకోవాలి. బహుశా మార్చి.. ఏప్రిల్‌లో ఎన్నికలు రావొచ్చు. ఓటు కేవలం హక్కే కాదు.. ప్రాథమిక హక్కు కూడా. అకారణంగా ఓటు తొలగిస్తే.. తొలగించిన అధికారి శిక్షకు అర్హులు. ఓటు హక్కు విషయంలో ఇబ్బందులుంటే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలి. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వినిపిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. వ్యక్తుల స్వేచ్ఛ హరించకూడదు అని నిమ్మగడ్డ అన్నారు. మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ప్రజాపాలన విజయవంతం చేయాలి

## కార్యకర్తలకు పొన్నం దిశానిర్దేశం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: జిల్లాలోని హుస్నాబాద్‌లో ప్రజా పాలనపై నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు.
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. అప్పులపై స్వేద పత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ముందు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సౌధ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి ఐదో తేదీలోపు జీతాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.



# తెలంగాణలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రం రిలీజ్

- ప్రజల వద్దకే పాలన
- ప్రజల్ని ప్రభుత్వం దగ్గరకు రప్పించకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్తోంది
- నిస్సహాయులకు సహాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- గతంలో గడీల పాలన కొనసాగింది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బుధవారం సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల లోగో, పోస్టర్, దరఖాస్తు ఫారంను విడుదల చేశారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు.

నిస్సహాయులకు సహాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తండాలు, గూడాలలో ఉన్న అత్యంత నిరుపేదలకు పథకాలు అందించేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. సచివాలయానికి, ప్రజాభవన్‌కు వచ్చి దరఖాస్తులు ఇవ్వడం కష్టమైన పని అన్నారు. హైదరాబాద్ రావాల్సిన పని లేకుండా గ్రామాల్లోనే లబ్దిదారుల ఎంపిక నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల్ని ప్రభుత్వం దగ్గరకు రప్పించకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళుతోందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు పంపుతున్నట్టు చెప్పారు. గ్రామ సభల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటీసీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి రప్పించడం కాకుండా ప్రజల వద్దకే వెళ్లి గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. డిసెంబరు 28 నుంచి గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డుల్లో ఐదు పథకాలకు (మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత) సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తాం. ఎనిమిది పనిదినాల్లో గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేశాం. జనవరి 7లోపు లబ్ధిదారుల వివరాలు సేకరించేందుకు యత్నిస్తున్నాం. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి న్యాయం చేసేందుకు యత్నిస్తుంది. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది అన్నారు రేవంత్ రెడ్డి. గ్రామసభల దరఖాస్తుతో వివరాలు మాకు అందుతాయన్నారు రేవంత్ రెడ్డి. ఎన్ని రోజుల్లో పరిష్కారం చేయగలుగుతం అనేది తెలుస్తుందన్నారు. మంచి ఆలోచనతో చేస్తున్నామని తెలిపారు. ప్రతి మండలం రెండు గ్రూపులు ఉంటాయని, ఒక గ్రూప్ కి ఎండీఓ.. మరో గ్రూప్ కి ఎమ్మార్వో బాధ్యత వహిస్తారని చెప్పారు. త్వరలోనే రేషన్‌కార్డులు ఇస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రేషన్‌కార్డులు ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయి. అభయహస్తం దరఖాస్తు చేసుకునే వారికి రేషన్ కార్డు లేకపోయినా పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదని.. అందుకు ప్రజావాణీలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే ఉదాహరణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు మోయలేని భారాన్ని గత పదేళ్లలో మోసారని అన్నారు. ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు తమ మీద మరింత విశ్వాసం కలుగుతుందన్నారు. గతంలో గడీల మధ్య పాలనా నడిచిందని.. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల కోసం వారి వద్దకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం, అధికారులకు దగ్గరైనప్పుడు సమస్యలు పరిష్కారం అవుతాయి. గ్రామసభల్లో దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉంటాయి. అర్హులైన ప్రతీ ఒక్కరికి గ్యారంటీలను అందిస్తాం. మారుమూల పల్లెకూ సంక్షేమ పథకాలు అందాలన్నదే మా లక్ష్యం. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుంది. ప్రతీ మండలంలో రెండు గ్రూవులు ఏర్పాటు చేస్తాం. మహిళలకు, వురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సభలు ముగిసిన తరువాత కూడా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. గడువు తరువాత దరఖాస్తులు స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు సీఎం. ఎవరూ ఆందోళన చెందొద్దు.. ఈ ప్రభుత్వం ప్రజలది..ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. జనవరి ఆరో తేదీ తర్వాత కూడా ఎంపీడీవో, ఎంఆర్‌వో ఆఫీసుల్లో అభయ హస్తం దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన లక్ష సాయం అందిం చారు. కేటీఆర్ దోచుకున్న కోట్ల రూపాయల్లో బాధితురాలికి లక్ష ఇచ్చారు. కేటీఆర్ తన లక్ష కోట్ల దోపిడీలో లక్ష రూపాయలు సహాయం చేసేలా చేశామన్నారు. అధికారంలో ఉండగా కేటీఆర్ లక్ష కోట్ల రూపాయలను అవినీతిగా.. అక్రమంగా సంపాదించారని.. అందులో లక్ష రూపాయలు కక్కించామని.. లక్ష కోట్ల అవినీతి డబ్బులో లక్ష రుపాయలు చెల్లించడం సంతోషంగా ఉందని, కేటీఆర్ వద్ద మిగిలిన 99వేల 999కోట్ల రుపాయల 99లక్షలు ఉన్నాయని వాటిని కూడా పేదలకు పంచాల్సి ఉందన్నారు.





# ఇండియా కూటమితో దేశానికి ముప్పు

- కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతృత్వంలోని కూటమితో దేశ సమగ్రతకు ముప్పు
- దేశప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి బహిరంగ ప్రకటన
- కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి అహంకారాన్ని ఆదిలోనే అడ్డుకోవాలి
- రాబోయే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలి
- కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సనాతన ధర్మానికి, హిందుత్వం, హిందీ మాట్లాడే ప్రజలకు కాంగ్రెస్ నేతృాఎత్వంలోని పనికిరాని కూటమి రోజు రోజుకూ ప్రమాదంగా మారుతోందనే విషయాన్ని దేశప్రజలు గమనించాలనీ కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి అన్నారు. మొదట్నుంచీ అవకాశం దొరికినవుడల్లా భారతదేశ సమైక్యతను అస్థిర పరిచేందుకు కాంగ్రెస్ నేతృాఎత్వంలోని కూటమి ప్రయత్నిస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ ప్రయత్నంతో దేశ సమగ్రతపట్ల తనకున్న విద్వేషాన్ని బయటపెట్టుకుంది. ఇటీవలే కాంగ్రెస్ కూటమిలోని డీఎంకే పార్టీకి చెందిన ఓ నాయకుడు యూపీ, బిహార్ నుంచి వచ్చే హిందీ మాట్లాడే వాళ్లు, తమిళనాడుకు టాయిలెట్లు కడిగేందుకు వస్తారని చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం, ఆక్షేపణీయం అని అన్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన కార్మికులు.. శ్రమనే నమ్ముకుని జీవనోపాధి కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళితే వారిని ఇంత నీచంగా అవమానించాల్సిన అవసరం ఉందా? శ్రమజీవులను అవమానించడం, కష్టపడి పనిచేసేవారికి అవహేళన చేయడం కాంగ్రెస్ పార్టీకి, వారితో అంటకాగుతున్న వారికి మొదట్నుంచీ అలవాటే. కుటుంబ రాజకీయాలే తప్ప సమాజం గురించి ఆలోచించడం తెలియని వారినుంచి ఇంతకన్నా గొప్పగా మరేం ఆశించగలమన్నారు. ఇది ఆ పార్టీలకు కొత్తేం కాదు. ఇటీవలే పార్లమెంటులో చర్చ సందర్భంగా.. రాజకీయ స్వార్థంతో కడుపునిండా ద్వేషాన్ని నింపుకుని మాట్లాడారు. గోమూత్రాన్ని తాగే రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తుందన్న ఆ ఎంపీ అహంకార పూరితమైన మాటలను యావత్ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అంతకుముందు కూడా కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతృాఎత్వంలోని కూటమి పార్టీలు హిందుత్వాన్ని, సనాతన ధర్మాన్ని కించపరిచేలా మాట్లాడాయి. డీఎంకే పార్టీ సనాతన ధర్మాన్ని కేన్సర్, డెంగ్యూ, మలేరియాతో పోల్చింది.

కొంతమంది కుహనా లౌకికవాదులు అహంకారవూరితంగా నోటికొచ్చినట్లు మాట్లాడటమే మేధావితనమని, గొప్పతనమని అనుకుంటున్నారు. ప్రతిసారీ హిందుత్వం, పేద ప్రజలపై తమ అక్కసును వెల్లగక్కడం ద్వారా 2024 ఎన్నికలకు తమ ఎజెండాను స్పష్టం చేస్తోంది. అధికారంలోకి వస్తే హిందుత్వాన్ని, హిందువులను నిర్మూలించడమే తమ ఆలోచన అని స్పష్టం చేస్తోంది. ఇలా మాట్లాడితే ప్రజల మనోభావాలు దెబ్బతింటాయేమోనని కూడా కాంగ్రెస్ పార్టీ ఆలోచించడం లేదన్నారు. జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదులపై ఇలాంటి భాషలోనే తీవ్రంగా దూషించాడు. ఆయన యూదులను మీదొక మతం కాదు సమాజానికి పట్టిన క్షయ వ్యాధి అని దూషించారు. చివరకు దీని ద్వారా హిట్లర్ సాధించిందేమీ లేదన్నారు. ఇలాంటివి మరెన్నింటిని హిందూ సమాజం, భారతదేశం కాంగ్రెస్ పార్టీ నుంచి చూడాల్సి వస్తుందో? జనవరి 22న రామమందిర నిర్మాణ ప్రారంభోత్సవం సమయానికి.. భారతదేశ ప్రజల నైతికతను దెబ్బతీసేలా మరెన్ని ప్రకటలు చేస్తారోననే ఆందోళన దేశ ప్రజలను కలవరపరుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షమైన తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ సనాతనధర్మాన్ని, శ్రీరాముడి అస్తిత్వాన్ని ప్రశ్నిస్తూ ఎన్నో ప్రదర్శనలు చేసింది. 1971, జనవరి 24న సేలంలో కాంగ్రెస్ కూటమిలోని డీఎంకే పార్టీ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి.. రాముడి దిష్టిబొమ్మలను చెప్పులతో కొట్టి దగ్ధం చేసింది. 2007లో సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్లోనూ పవిత్రమైన రామసేతును కూల్చి.. సేతు సముద్రం షిప్పింగ్ కెనాల్ ప్రాజెక్టును నిర్మించాలనుకుంటున్నట్లు పేర్కొంది. వురాణాలు, ఇతిహాసాల్లో పేర్కొన్న అంశాలన్నీ ప్రాచీన భారతీయ సాహిత్యసృాఎష్టి అని,వీటికి చారిత్రక ఆధారాలేమీ లేవని ఆ అఫిడవిట్ లో పేర్కొంది. డీఎంకే పార్టీ, ఓ అడుగు ముందుకేసి రాముడెవరు? ఆయన ఏ ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ చదివాడు? ఈ బ్రిడ్జు ఎప్పుడు కట్టాడు?దీనికేమైనా ఆధారాలున్నాయా? అని ప్రశ్నించింది. కాంగ్రెస్ పార్టీ, వారి కూటమిలోని పార్టీల అజెండా చాలా స్పష్టంగా కనబడుతోంది. కాంగ్రెస్ పార్టీ ఆలోచన, ముందుకు సాగుతున్న తీరు భారతదేశ అంతర్గత భద్రతను ప్రశ్నించేదిగా ఉంది. మెజారిటీ ప్రజల విశ్వాసాన్ని, అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రవర్తిస్తోంది. ఈ విషయాన్ని ప్రతి భారతీయుడూ గమనించి, ఖండించాలని అన్ని వర్గాల ప్రజలకు మనవిచేస్తున్నాను.

# బీసీలను ఎదగనివ్వరా..?

- బీసీ అధికారులపై వేధింపులు ఎందుకు
- ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్‌ను వెంటనే విడుదల చేయాలి
- ఆయన అరెస్టును తీవ్రంగా ఖండించిన 21 బీసీ సంఘాలు
- సీఎం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: బీసీల ఎదుగుదలను కొంత మంది అగ్రకుల అధిరాలు ఓర్వలేక పోతున్నారని, ఐపీఎస్ అధికారి డాక్టర్ నవీన్ కుమార్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. బుధవారం కాచిగూడ హోటల్ అభినందన్‌లో 21 బీసీ సంఘాల సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా నవీన్ కుమార్ అరెస్టు చేయడాన్ని బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని నవీన్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ..
డాక్టర్ నవీన్ కుమార్ ఐపిఎస్ పోలీస్ అకాడమీ లో జాయింట్ డైరెక్టర్ గా 2008 గత ఆరు సంవత్సరాల నుండి పోలీస్ అకాడమీ లో తన సేవలను కొనసాగిస్తూ వికారాబాద్ లో ఎస్పీగా పనిచేయడం జరిగింది ఉమ్మిడి రంగారెడ్డి జిల్లాలో డీసీపీగా తన విధులు నిర్వహించడం జరిగింది .
ఈరోజు పోలీసు అకాడమీలో జాయింట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ నవీన్ కుమార్ గారిని ఈరోజు 27 12వ నెల 2023 ఉదయం 10 గంటలకి బంజర హిల్స్ నుండి డ్యూటీ కి పోతుండగా మఫ్టీలో 15 మంది పోలీసులు ఎలాంటి కారణం లేకుండా ఎలాంటి విషయం చెప్పకుండా అరెస్టు చేసి సిసిఎస్ కి తరలించడం జరిగింది డ్యూటీలో ఉన్న ఒక వెనుకబడిన జాతిబిడ్డ వుట్టడమే పాపమా ఒక ఐపీఎస్ గా అధికారిని ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా అరెస్టు చేయడం దారుణం నీతి నిజాయితీగా పని చేస్తున్న బీసీ బిడ్డ డాక్టర్ నవీన్ కుమార్ ప్రమోషన్ ఆపడానికి ఎన్నో ఎత్తుగడలు వేసి ఒక రిటైర్డ్ ఓసి ఆఫీసర్ బన్వర్లాల్ ఫిర్యాదు మేరకు ఇలాంటి చర్యలు చేపట్టడం తగదు అని హెచ్చరించారు ఒక బీసీ ఐపీఎస్ అయితే ఓర్వలేని అగ్రకులాలు బీసీ బిడ్డలు ప్రమోషన్ వస్తే బీసీల ఎదగలను ఎదుగుదలను తట్టుకోలేక అక్రమంగా అక్రమ మార్గంగా బీసీ బిడ్డలపై కేసులు పెట్టడం బీసీలను అణిచివేయడం తగదు అని హెచ్చరించారు బడుగు బలహీన వర్గాల జాతి బిడ్డలు ఇప్పుడిప్పుడే చదువుకొని ఐఏఎస్ ఐపీఎస్ లో 50% ఉండాల్సిన జనాభాలో తొమ్మిది శాతం కూడా లేకపోవడం సిగ్గుచేటుమని ఐపీఎస్ గా పనిచేస్తున్న ఒక్కరు ఇద్దరు ఉంటే కూడా అగ్రకులాలు ఓర్వలేక ప్రమోషన్లు వస్తే తట్టుకోలేక మరొకసారి ఇలాంటి కార్యచరణ చేపడితే బీసీ ఎస్సీ ఎస్టీ బిడ్డలు ఊరుకోరని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చక్కని పాలన కొనసాగిస్తున్నారు. కొంధరు వ్యక్తిగత కారణాలలో ఈర్ష ద్వేషాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తగధని హెచ్చరించారు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య , జిల్లాపల్లి అంజి,వేముల రామకృష్ణ, కృష్ణ యాదవ్, పృధ్వీ గౌడ్, ఉదయ్ నేత, మోడి రాందేవ్ యాదవ్, పితాని ప్రసాద్, మధుసూదన్ తదితర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ప్రధాని దగ్గరకు వెళ్లి రాష్ట్రం పరువు తీశారు

## బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని ప్రధాని దగ్గర కు రేవంత్ రెడ్డి వెళ్లి తెలంగాణ పరువు తీశారనీ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్ అన్నారు. రైతు బంధు 15 వేలు అని చెప్పి ఇప్పుడు అప్లికేషన్ అడుగుతున్నారు. ఇది మోసం ఇది దగా దరకాస్తుల పేరుతో కాలయాపన చేసే ప్రయత్నం అని విమర్శించారు. డిసెంబర్ 9 న 4 వేల పెన్షన్ అని చెప్పి ఇప్పుడు ఎందుకు అప్లికేషన్ అడుగుతున్నారనీ, కరెంట్ బిల్లు కట్టొద్దు అని చెప్పారు..దాని గురించి ఏమైందనీ ప్రశ్నించారు. డబ్బులు లేనప్పుడు పేపర్ లకు, మీడియా కు దేశమంతా అడ్వటైజ్మెంట్ ఎందుకు ఇచ్చారనీ, లంకె బిందలున్నయని వస్తే ఖాళీ బిందలు అని ఈ దుబారా ఎందుకు చేస్తున్నారు. సీఎం హోదాలో ఉన్నప్పుడు కొన్ని సంప్రదాయలు పాటించాలి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు.. ప్రతిపక్ష నేతగా నే మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి



గాలిలో తేలియాడుతున్నరు. భూమి మీద లేరు. పేమెంట్ కోట అయిన మీరు పదేపదే మేనేజ్ మెంట్ కోటా అనడం కరెక్టా అని ప్రశ్నించారు. మీడియా ను పెద్దమనిషి గా కెసిఆర్ ఒక మాట అంటే తప్పుపట్టారు. కానీ మీరు మాత్రం జర్నలిస్ట్ లను అరే, రారా పోరా కొడతారా.. మీ హోదా కు ఇది తగునా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డికి సెక్రటేరియట్ దుబారా గా భావిస్తే భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ హాస్పిటల్ గా మార్చండనీ డిమాండ్ చేశారు.
గతంలో మీరు చెప్పినట్లు ప్రగతి భవన్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ గా లేకుంటే అదికూడా హాస్పిటల్ గా మార్చండనీ అన్నారు. సీఎం కోసం కొని బుల్లెట్ ప్రూఫ్ కోసం విజయవాడలో ఉన్న కార్లు అంబులెన్స్ గా మార్చండనీ అన్నారు. ప్రగతి భవన్ ఉండగా హెచ్ ఆర్ డి లో లో ఎకరం లో కొత్త క్యాంప్ కార్యాలయం ఎందుకు కట్టాలని చూస్తున్నారు. ఇది దుబారా కాదా అని ప్రశ్నించారు. ఒక పెయింటర్ అయిన రేవంత్ రెడ్డి కోట్ల రూపాయలు, జూబ్లీహిల్స్ లో ఇళ్లు ఎక్కడినుంచి వచ్చాయనీ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అఫిడవిట్ లో పెట్టిన 8 కోట్ల ఆస్తి , ఆయన భార్య కున్న 15 కోట్ల ఆస్తి ఎలా వచ్చాయనీ,13 లక్షల ఐటీ కట్టారు. నెలకు లక్ష రూపాయిలు సంపాదించే రేవంత్ రెడ్డి ఇన్ని కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారు. తెలంగాణ ప్రజలకు చెప్పండి..వారు కూడా సంపాదించుకుంటారు. సెక్రటేరియట్ ను రాజకీయాలకు వాడుకోకండనీ దాసోజు శ్రవణ్ దాసోజు శ్రవణ్ హితవు పలికారు కిషన్ రెడ్డి.

యూనిసెఫ్ వచ్చే మే నెలలో విడుదల కానున్న వార్షిక నివేదికకు ముందుగా డిసెంబర్ 22 న తన సమీక్షను విడుదల చేసింది. యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ ( యునిసెఫ్ ) అనేది ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు మానవతా మరియు అభివృద్ధి సహాయాన్ని అందించి బాధ్యత వహించే ఐక్యరాజ్యసమితి యొక్క ఏజెన్సీ. ఈ ఏజెన్సీ 192 దేశాలు మరియు భూభాగాలలో ఉనికిని కలిగి ఉన్న ప్రపంచంలో అత్యంత విస్తృతమైన మరియు గుర్తించదగిన సామాజిక సంక్షేమ సంస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యకలాపాలలో వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నివారణ, హెచ్.ఐ .వి ఉన్న పిల్లలు మరియు తల్లులకు చికిత్స అందించడం , బాల్యం మరియు తల్లి పోషణను మెరుగుపరచడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం , విద్యను ప్రోత్సహించడం మరియు విపత్తులకు ప్రతిస్పందనగా అత్యవసర సహాయాన్ని అందించడం వంటివి ఉన్నాయి. తన సమీక్షలో ప్రస్తావించిన ఆసక్తి కరమైన విషయాలలో కొన్నింటిని చూద్దాం. ప్రపంచ వ్యాప్తంగా గత మూడేళ్లలో బహుమితీయ పేదరికంలో నివసిస్తున్న పిల్లల సంఖ్య 15 శాతం పెరిగి 1.2 బిలియన్లకు చేరుకుంది. దాదాపు 600 మిలియన్ల మంది పిల్లలు కనీస పఠనా ప్రమాణాలను కలిగి లేరు. ప్రతిరోజూ సుమారు 14,000 మంది ఐదేళ్లలోపు పిల్లలు అతిసార వ్యాధులు, మలేరియా వంటి ఎక్కువగా నివారించగల వ్యాధుల వలన మరణిస్తున్నారు. గడిచిన ఇరవై సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా పిల్లల పోషకాహార లోపంలో తగ్గుదల కనిపించడం శుభపరిణామం. ఈ పిల్లల సంఖ్య 55 మిలియన్ల లేదా మూడింట ఒక వంతు కంటే ఎక్కువగా ఉంది. కోవిడ్–19 మహమ్మారి సమయంలో అనూహ్యంగా పడిపోయిన పిల్లల ఇమ్యునైజేషన్ రేట్లు గ్లోబల్ ఇమ్యునైజేషన్ సేవలతో పుంజుకున్నాయి. ఈ కార్యక్రమం 2021 కంటే గత సంవత్సరం నాలుగు

## పిల్లలు ఎదుర్కోబోయే సవాళ్లు యునిసెఫ్ పరిష్కారాలు

మిలియన్ల మంది ఎక్కువ పిల్లలకు అందజేయడం జరిగింది. 2023 వ సంవత్సరంలో ప్రపంచంలోని పిల్లలు సంఘర్షణలు ,వాతావరణ మార్పులు మధ్య వారి హక్కులకు విరుద్ధమైన వాతావరణంలో ఎక్కువగా జీవిస్తున్నారు. అయినప్పటికీ యునిసెఫ్ పిల్లలు మరియు యువకుల కోసం ఎన్నో కార్యక్రమాలను కొనసాగించడానికి 190 కంటే ఎక్కువ దేశాలు మరియు భూభాగాల్లో 17,000 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. 2023 సం.లో పిల్లల కోసం యునిసెఫ్ సాధించిన విజయాలు ఆశాజనకంగా ఉన్నాయి. దీనిలో భాగంగా 23 మిలియన్ల మందికి పైగా ప్రజలకు సురక్షిత మంచి నీటిని అందించింది. 27 మిలియన్ల పిల్లలకు మీజిల్స్ టీకాలు వేశారు. 150 మిలియన్ల కంటే ఎక్కువ మంది పిల్లలకు పిల్లల క్షీణత ( ఎత్తుకు తగ్గ బరువు )ను ముందస్తుగా గుర్తించి చికిత్స చేసింది. పేదరికంలో నివసించే పిల్లలు, సంఘర్షణల బారిన పడిన పిల్లలు,వైకల్యాలున్న పిల్లలు మరియు బాలికలు – అత్యంత బలహీనమైన మరియు వెనుకబడిన పిల్లలను చేరుకోవడంపై దృష్టి కేంద్రీకరించినప్పుడు యునిసెఫ్ పిల్లలందరికీ మెరుగైన పరిస్థితులను సృష్టించింది. మానవతా సంక్షోభంలో ఉన్న పిల్లలకు యునిసెఫ్ మద్దతునిస్తోంది. దీనికి మరిన్ని వనరులు చాలా అవసరం. పెరుగుతున్న సంఘర్షణలు, విపత్తులు, ఆహార అభద్రత మరియు వ్యాధుల వ్యాప్తి ని రాబోయే సంవత్సరాలలో ఎదు–ర్కోవలసి రావచ్చు. 2024 సం.లో మరింత శ్రద్ధ మద్దతు అవసరమయ్యే 13 అత్యవసర పరిస్థితులును గుర్తించింది. ఆఫ్ఘనిస్తాన్, బుర్కినా ఫాసో, కామెరూన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో,ఇథియోపియా, హైతీ, మయన్మార్, సోమాలియా, దక్షిణసూడాన్,పాలస్తీనా,సూడాన్ దేశాలలో మానవతా సంక్షోభాలు, ఆర్థిక పతనం, వాతావరణ వైపరీత్యాలు, మానవహక్కుల ఉల్లంఘనలు, అంతర్గత స్థానభ్రంశం, సాయుధ హింస, జనాభా ఒత్తిళ్లు, అనారోగ్య సమస్యలు, పోషకాహార లోపాలు, అంతర మతహింస, పొరుగు దేశాలనుండి శరణార్థుల రాక, అంటువ్యాధుల వ్యాప్తి, వరదలు, ఆహార ధరల పెరుగుదల, విద్యావకాశాల లేమి, ఉపాధ్యాయుల కొరత, రాజకీయ కల్లోలం, పౌర అశాంతి, బాలల హక్కుల ఉల్లంఘనలు, కరువులు మొదలైన సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయి. వీటి ప్రభావం పిల్లలపై పడుతుంది. వీటిని పరిష్కరించడానికి యునిసెఫ్ చాలా కార్యక్రమాలను చేస్తుంది. వాటిలో ముఖ్యమైనవి అయా దేశాలలో ఉన్న ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ పతనాన్ని నిరోధించడానికి ఆరోగ్య కార్యకర్తలకు వేతనాలు చెల్లించడం, అవసరమైన మందులు, విద్య పరికరాలు అందిస్తుంది. పోషకాహార లోపాన్ని నివారించడానికి అవసరమైన ఆహార ధాన్యాలు అందజేయడం, నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రతకు అవసరమయ్యే నీటి పంపులను సోలార్ శక్తితో నిర్మించడం, విద్య కొరతను అధిగమించడానికి విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం, వ్యక్తిగత పాఠశాల కిట్లు అందజేయడం వంటి కార్యక్రమాలు అమలుచేయడం, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం, తగు మానవతా సహాయం అందజేయడం, మానసిక – సామాజిక మద్దతు కల్పించడం, పిల్లలకు భద్రత కల్పించడం, కమ్యూనిటీ గ్రూపులు ఏర్పాటు చేయడం, టీకా కార్యక్రమాలు నిర్వహించడం, చిన్న పిల్లల తల్లులకు పోషకాహారం ఇవ్వడం, లింగ ఆధారిత హింసా బాధితులకు మరియు తోడు లేని , వేరుచేయబడిన పిల్లలకు రక్షణ సేవలు అందించడం, వినోద మరియు అభ్యాస కార్య కలాపాలను ఏర్పాటు చేయడం , సురక్షిత ప్రాంతాలను ఏర్పాటు చేయడం మొదలగు యెన్నో కార్యక్రమాలను అమలు చేయడానికి యునిసెఫ్ మరియు దాని భాగస్వామ్య సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి

# ప్రజా పాలన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వరం

**డాక్టర్.ఎస్.విజయ భాస్కర్., 9290826988**

■ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు సదస్సుల నిర్వహణ ■ ఆరు పథకాలపై దరఖాస్తుల స్వీకరణకు మార్గం సుగమం ■ ప్రజల దగ్గరకు వెళ్ళి సమస్యలు పరిష్కరించడం గొప్ప విషయం ■ నేతలు అధికారుల ద్వారా జనం సమస్యల సేకరణ ■ గడీల నియంతృత్వ, నిరంకుశ పాలన చరమగీతం

తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని అన్ని ప్రాంతాలలో, అన్ని గ్రామాల్లో పాత 10 జిల్లాల ప్రాతిపదికన ప్రజాపాలన నిర్వహించడం పేద, బడుగు,బలహీన,ఎస్సీ,ఎస్టీ, బిసి ప్రజలకు వరంగా చెప్పవచ్చు. మండల కార్యాలయాలు, జిల్లా పరిషత్,మండల పరిషత్, మున్సిపాలిటీ, కలెక్టర్ వివిధ కార్యాలయాల చుట్టూ కాళ్ళకు చెప్పులు అరిగేలా తిరిగిన కాని పనులు ప్రజల దగ్గరకు వెళ్ళి పరిష్కరించడం గొప్ప విషయం ఆహ్వానించదగిన కార్యక్రమం.ప్రభుత్వం పేదలకు చేపట్టే కార్యక్రమాలు గడప గడపకు చేరాలని నిజమైన అర్హతలు కలిగిన అర్హులైన లబ్ధిదారులకు అందాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని పాత 10 జిల్లాలకు పది మంది మంత్రులను ఏర్పాటు చేసి ఒక్కో జిల్లాకు ఒక్కో మంత్రి ప్రజల సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించడానికి చేస్తున్న కార్యక్రమం ఈ ప్రజాపాలన.

ప్రజాపాలనలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ముఖ్యంగా 1.మహాలక్ష్మి పథకం 2.రైతు భరోసా 3.గృహజ్యోతి పథకం. 4.ఇందిరమ్మ ఇండ్ల పథకం 5.చేయూత పథకం మొదలైన అన్ని విషయాల మీద దరఖాస్తులు తీసుకొని సంబంధిత అధికారుల కు అప్పడిది అప్పుడే పంపడం జరుగుతుందని అన్నారు.ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళిన ఆన్లైన్ చేసుకొని రావాలని ఆన్లైన్ తర్వాత ఆఫ్ లైన్ అని కార్యాలయాల చుట్టూ తిరిగిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే గ్యారంటీ లేదు.గత ప్రభుత్వం ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని మంత్రులను, శాసనసభ సభ్యులను, శాసన మండలి సభ్యులను, ఉన్నతాధికారులను, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, మహిళ సంఘం,విద్యార్థి , యువజన సంఘాల నాయకులను కలవడానికి అవకాశం ఉండేది కాదు. తెలంగాణ గత మంత్రులను కలిస్తే మా చేతుల్లో ఏమీ లేదని అంతా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు చూసుకుంటున్నారని అనే వారు.తెలంగాణ గత మంత్రులను రాష్ట్ర వ్యాప్తంగా అధికారాలు అప్పచెప్పకుండా వారి వారి నియోజక వర్గం బాధ్యతలను చూసుకోవాలని చెప్పేవారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్ పేరును మార్చివేసి జ్యోతి రావు పులే ప్రజా భవన్ గా మార్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఇతర మంత్రులు కలిసి ప్రజలు ప్రజా భవన్ కు వచ్చి సమస్యలు చెప్పుకోవడానికి ప్రగతి భవన్ కంచెను తొలగింప జేశారు. ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం ప్రజాభవన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిర్వహించి అనేక సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు.

చాలామంది ప్రజలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని ప్రజల వద్దకు పాలన వెళ్ళాలని దూర దూర ప్రాంతాల నుండి హైదరాబాద్ కు రావడానికి ప్రజలకు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చక్కని కార్యక్రమానికి స్వీకారం చేశారు. ప్రజాపాలన ఈ నెల 28.12.2023 ఉదయం 8 గంటల నుండి




మధ్యాహ్నం 12 గంటల వరకు మళ్ళీ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జనవరి 6 ( 06.01.2023 ) వరకు ప్రతి పనిదినాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని జరపడానికి అర్హులైన లబ్ధిదారులకు నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు,ఆరు గ్యారంటీ లను అమలు చేయడానికి ప్రజా పాలన లో స్వీకారం చేయనున్నారు.ఈ ప్రజాపాలనలో మండల స్థాయిలోను,పట్టణ ప్రాంతాల్లో వార్డుల సంఖ్యకు అనుగుణంగాను అధికారుల బృందాలను ఏర్పాటు చేశారు.ప్రతి బృందం లో తహశీల్దార్ లేదా రెవెన్యూ శాఖ ప్రతినిధి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేదా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతినిధి,మండల పంచాయతీ అధికారి లేదా పంచాయతీ రాజ్ శాఖ ప్రతినిధి,మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ శాఖ ప్రతినిధి, పౌర సరఫరాల శాఖ ప్రతినిధి, పీహెచ్ సీ వైద్యాధికారి లేదా వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధి, మండల విద్యాధికారి లేదా విద్యా శాఖ ప్రతినిధి,సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇతర సంబంధిత అధికారులు పది మంది బృందాలుగా ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది.పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్, రెవెన్యూ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య, విద్యా, విద్యుత్ శాఖ ప్రతినిధులతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు.ప్రతి గ్రామ పంచాయతీ/ వార్డుకు ఒక అధికారి ( పంచాయతీ కార్యదర్శి/ ఇతర అధికారి) ఇన్చార్జి గా నియమించారు.నియోజక వర్గ స్థాయిలో నోడల్ అధికారిని నియమించారు వారితో కార్యక్రమ పర్యవేక్షణ చేయించాలని జిల్లా కలెక్టర్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.స్త్రీ పురుషులకు విడి విడిగా కౌంటర్ లు ఏర్పాటు చేసి దరఖాస్తులన్నీ కంప్యూటరీకరణ చేసి రసీదు జారీ చేస్తారు.ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించి తర్వాత వెరిఫికేషన్ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.తాగునీరు, టెంట్ సౌకర్యాలు, కౌంటర్ల కోసం టేబుల్ లు, క్యూ లైన్లు ఏర్పాటు కోసం బారికేడ్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది.

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ప్రజా పాలన:–

ప్రజల చేత, ప్రజల కొరకు,ప్రజల యొక్క ప్రజలే పరిపాలించే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం.ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రజాస్వామ్యంలో అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ప్రజల ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తమకు నచ్చిన నాయకులను ఓటు అనే ఆయుధంతో ఎన్నుకోవడం జరుగుతుంది.ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు ప్రజలకు సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉంటుంది.ప్రజాపాలన లో ప్రజల సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజాపాలన ను ఏర్పాటు చేయడం జరిగింది.గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మంత్రులను, శాసనసభ సభ్యులను, శాసన మండలి సభ్యులను, ఉన్నతాధికారులను, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, మహిళ, విద్యార్థి, యు–వజన, ప్రజా సంఘాల నాయకులను కలవకుండా గడీలలో ఉండి నియంతృత్వ, నిరంకుశ పాలన కొనసాగించారు.ప్రజల ధనంతో కట్టిన ప్రగతి భవన్ చుట్టూ ఇనుప కంచెను వేసి ఎవ్వరికీ అనుమతి ఉండేది కాదు.ఇనుప కంచె సగం రొడ్డును ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగేది.ఎన్నికలలో ప్రజలు నియంతృత్వ, నిరంకుశ పాలన ను తిరస్కరించి ప్రజాస్వామ్య పాలన కోరుకున్నారు.నూతన ముఖ్యమంత్రి గా ఎ.రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే ముందు ప్రగతి భవన్ పేరును మార్చివేసి జ్యోతి రావు పులే ప్రజా భవన్గా చేశారు.ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రజాభవన్ లో, అంబేద్కర్ సచివాలయం లో అందుబాటులో ఉంటారని ప్రజలు ఎప్పుడైనా కలిసి తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించరించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి మంగళవారం,ప్రతి శుక్రవారం రాష్ట్ర స్థాయి లో ప్రజా భవన్ లో ప్రజలు తమ సమస్యలను తెలియజేయడానికి అవకాశం ఉంది.డిసెంబర్ 28 నుండి జనవరి 6 వ తేదీ వరకు పాత 10 జిల్లాలలో జరిగే ప్రజాపాలన లో రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ ఒకే దరఖాస్తు లో అన్నింటినీ రాయాలి.రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు ఫారం లో పూర్తి వివరాలు రాసి దరఖాస్తు చేస్తే వారికి దరఖాస్తు తో పాటు మిగిలిన ప్రయోజనాలను కలిగించడం జరుగుతుంది.ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు అందుబాటులో ఉండకపోవడం ఉన్నా దరఖాస్తు లో తప్పులు ఉన్నాయని మాటిమాటికీ చెప్పులరిగేలా తిప్పడం, ఆన్లైన్ చేసి రావాలని చెప్పడం ఆన్లైన్ చేసి వచ్చిన లైన్ లలో నిలబెట్టడం లాంటి విషయాలతో విసిగి వేసారి పోయిన ప్రజలకు ఇండ్ల దగ్గరకు వచ్చి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలనే ఉద్దేశంతో అధికారులను ఆదేశించాడం పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్, వృద్ధులకు, వికలాంగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# హస్తం పార్టీ ఆశలు చిగురించేనా?

■ దేశ రాజకీయాల్లో మళ్ళీ ఒక ప్రధాన శక్తిగా కాంగ్రెస్ ■ రాహుల్ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ కు 'సంజీవని' ■ మరోమారు గాంధియేతర కుటుంబం నుంచి అధ్యక్షులు ■ మతశక్తులకు అప్పనంగా దేశం దక్కింది ■ తాజా పరిస్థితులలో 2024 అధికారంలోకి బిజెపినే



**డాక్టర్ సంగని మల్లేశ్వర్ 9866255355**

భారతదేశంలో జాతీయతా భావం, నూతన చైతన్యం, వలసవాద వ్యతిరేక జాతీయోద్యమాలు 1857లో సిపాయిల తిరుగుబాటు జరిగిన తరువాత ప్రారంభమైనాయి. ఆధునిక విద్య, పాశ్చాత్య విజ్ఞానం వల్ల ప్రభావితమైన మధ్య తరగతి మేధావి వర్గం జాతీయోద్యమానికి శ్రీకారం చుట్టింది. సిపాయిల తిరుగుబాటు తర్వాత, బ్రిటిష్ ప్రభుత్వంపై అసంతృప్తిని బుజ్జగించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైంది. జాతీయ వాద రాజకీయ కార్యకర్తలతో ఒక అఖిల భారత సంస్థను స్థాపించాలన్న భారతీయుల ఆలోచనకు ఏ .ఓ హ్యూమ్ 1829%--%1912 మధ్య కాలంలో ఒక నిర్దిష్టమైన తుది రూపు నిచ్చాడు. 1885 డిసెంబర్లో బొంబాయిలో ఉమేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షతన వివిధ రాష్ట్రాల నుంచి 72 మంది ప్రతినిధులతో భారత జాతీయ కాంగ్రెస్ భారత ప్రజా జీవితంలోకి ప్రవేశించింది. అప్పటికే మన రాజకీయ పరిజ్ఞానము పరిణతమైనది. జాతి మత వర్గ విభేదములు సర్దుబాటు చేసుకొని భారతీయులు ఒక్క త్రాటి మీద నిలవవలసిన ఆవశ్యకత వచ్చింది. కొత్తశక్తులు సాంఘిక సంస్కరణలను చేపట్టి తమ ప్రభావములు ఇంటింటిపై ప్రసరింపచేసుకొని నూతన చైతన్యమును బాటలు వేసినాయి. మూడు దశాబ్దాల కృషి ఫలించినది. అదే మన భారత జాతీయ కాంగ్రెస్. రాజకీయాభ్యుదయమునకు వారసత్వం సృష్టించి ముందు తరముల వారికి పాలు పంచగలిగినది.అమెరికా తత్త్వవేత్త ,రచయిత జిమ్ కోలిన్స్ చెప్పినట్లుగా అనేక విజయాల ద్వారా వచ్చిన గర్వంతో హస్తం పార్టీలో బలమైన నాయకత్వం లేకుండా నెహ్రూ కుటుంబం జాగ్రత్త పడటం వల్ల బయటి వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించలేదు. సోనియా గాంధీ మాత్రం బిన్నంగా గాంధేతర కుటుంబం నుంచిఅధ్యక్షులుగా మల్లికార్జున ఖర్గేను నియమించి ఎనలేని ప్రజాధారణను పొందిందంటే అతిశయోక్తి కాదు.

దేశ రాజకీయాల్లో కాంగ్రెస పార్టీ మళ్ళీ ఒక ప్రధాన శక్తిగా అవతరిస్తుందనే భావం ఒక డీకే శివకుమార్,అనుముల రేవంత్ రెడ్డి దూకుడు,పకడ్బందీ ప్రణాళికలు చూస్తే అర్థం అవుతుంది. కాంగ్రెస్ భవిష్యత్తు గురించి 2024లో కూడా అధికారంలోకి వస్తుందనే అనుమానం అందరిలో దాపురించింది.అయితే కాంగ్రెస్ పార్టీ కష్టాలకు అంతే లేనట్లుంది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల్లో చవిచూసిన చేదుఫలితాలు ఒకింత ఖంగారు పెడుతున్నాయి. అధికారంలో ఉండి కూడా రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లో ఓటమికి గురికావడం మధ్యప్రదేశ్,మిజోరాం చేజార్చుకునే సరికి 2019 ఫలితాలు పునరావృతం అవుతాయా? మళ్ళి మతశక్తులకు అప్పనంగా చేతులో పెడుతారా? 140 కోట్ల ప్రజల అంచనాలు తప్పుకాకపోవచ్చనే అభిప్రాయం సర్వత్రానెలకొంది. దానికి బలమైన కారణం ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకు పోవడమే. గాంధీ నెహ్రూ వంశీయులు పార్టీ పునరుద్ధరణకు ఆరాట పడుతున్నట్లుగా సంకేతాలిస్తున్నారు. ఎస్సి,ఎస్టీ,ఓబీసీల సంక్షేమానికి ఏదో ఒకటి చేయాలనీ గ్యారెంటీల పేరుతో తాపత్రయం పార్టీకి మళ్ళీ మంచి రోజులు రాబోతున్నాయని కర్ణాటక, తెలంగాణ ఫలితాలు సాక్ష్యాత్కరిస్తున్నాయి.ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రతికూల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రాభవం తగ్గిపోవడం మరోసారి చర్చకు వచ్చింది.అయితే చేతులు కాలినాక ఆకులు పట్టుకోవడం కాంగ్రెస్ కు కొత్త కాదు.ఇప్పటికే శత్రువు శత్రువు మిత్రుడన్న మాదిరిగా ఇండియా పేరుతో కూటమి బలోపితానికి కాంగ్రెస్ తగ్గి నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి పూర్వ వైభవం సాధిస్తుందా? లేక ప్రాంతీయ పార్టీల పొత్తులు బెడసికొట్టి 2014,2019 చేదు ఫలితాలు పునరావృతం అవుతాయా? అనే ప్రశ్న అందరి మెదడును తొలుస్తున్నది.కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా వెన్నుదన్నుగా నిలిచినా మైనార్టీ ఓట్లు చెల్లా చెదురవ్వడం జీర్ణించుకోవడం లేదు.

కాంగ్రెస్ చింతన్ శిబిరాల్లో ఆర్భాటం జాస్తి,ఆచరణ నాస్తి అన్నది ఎప్పటినుంచో వినిపిస్తున్న విమర్శకు తగ్గట్టుగా కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలు అద్దం పడుతున్నాయి.పట్టుమని నాలుగు నెలలు కూడా లేని పార్లమెంట్ ఎన్నికల్లో ముందస్తు ప్రణాళిక అంటూ ఏదీ రూపుదిద్దుకోవడం లేదు. నెరవేర్చాలన్న నిబద్ధత జాతీయ నాయకత్వంలో కనబడడం లేదు. పేరుకే ఇండియా కూటమి ఉన్నా ఏ నిర్ణయాలైన సోనియా కుటుంబం కనుసన్నల్లోనే జరిగిపోతుందనే ప్రచారం ఉంది.అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నిక తర్వాత కొత్త నాయకత్వం అవతరించే సరికి కొత్త ఆశలు చిగురించాయి.అయితే నూతన ఆరంభం దృఢ సంకల్పం,కొత్త మార్పు అంటూ ఊకదంపుడు ప్రసంగాలు రివాజుగా సాగిపోతున్నాయి.భారతీయ జనతా పార్టీ వ్యతిరేక ఓట్లలో చీలికను నివారించడానికి ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలను దూరం చేసుకోవద్దనే అభిప్రాయంతో దారులు వెతుకుంటున్నారు. అధికారికంగా మల్లికార్జున ఖర్గే అధ్యక్షుడు అయినా అనధికారంగా రాహుల్ సలహాలు,సూచనలు తూ.చ తప్పకుండా పాటించుతారనే అభిప్రాయం ఉంది. కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం సాధించాలంటే దశాబ్ద కాలంగా జరిగిన తప్పులు దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సీనియార్టీ పేరుతో కాకుండా సిన్సియర్ గా పనిచేసే కొత్త తరాన్ని ప్రోత్సహించడం వల్ల, ఎప్పుడొచ్చామని కాదన్నయ్యా బుల్లెట్ దిగిందా లేదా? అనేది పాయింట్ 'పోకిరి' సినిమా పంచ్ డైలాగ్ లా రేవంత్ ఆసక్తికర డైలాగ్ లు కాంగ్రెస్ ను అందలం ఎక్కించాయనేది నిర్వివాదాంశం.

## వందేమాతరం... స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదం

వందేమాతరం...అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదం. ఒకనాడు ఏ ఇరువురు భారతీయులు కలిసినా వందేమాతరం అంటూ అభివాదం చేసు కోవడం, వందేమాతరం బ్యాడ్జీలు ధరించడం, లాంటి చర్యల వలన 1905–11 మధ్య జరిగిన ఈ ఉద్యమానికి వందేమాతరం ఉద్యమం అనే పేరు సార్థకం అయింది.1896 డిసెంబర్ 28న రహీంతుల్లా ఎం. సయానీ అధ్యక్షతన నిర్వహించిన కలకత్తా కాంగ్రెసు సభల్లో వందేమాతరం గీతాన్ని తొలి సారి పాడారు.ఆనంద మఠం నవలని భారతదేశ చారిత్రక నవలలల్లో అత్యంత ప్రధానమైనదని భావిస్తారు. రామకృష్ణ పరమహంస సమకాలీనులు, ఆయన సన్నిహిత మిత్రులు అయిన బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ ఆనంద్మఠ్ రచించారు. వందేమాతరంను ఎన్నో ఏళ్ల ముందే ఆయన ఒక కవిత రూపంలో రాశారు. అయితే తర్వాత ప్రచురితమైన ఆనంద్మఠ్ నవలలో దానిని భాగం చేశారు. అది అలా దేశవ్యాప్తంగా జాతీయ వాదానికి ప్రతీకగా మారిపోయింది.గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి బాణీని సిద్ధం చేశారు. వందేమాతరం జనాదరణ చాలా వేగంగా పెరుగుతూ వచ్చింది.

బంకించంద్ర ఈ నవలని బెంగాలీలో రాయగా, తరువాత ఇతర భాషలలోనికి అనువదించ బడింది. ఈ నవలలో ఉపయోగించిన వందేమాతరం గీతాన్ని 1896 కాంగ్రెస్ మహాసభల సందర్భంగా రవీంద్రనాథ్ టాగోర్ ఆలపించారట. తరువాత వందేమాతరం ఎంతో ప్రఖ్యాతి చెందింది. స్వాతంత్ర్య సంగ్రామంలో జాతీయవాద నినాదంగా వాడబడింది. స్వాతంత్ర్యానంతరం భారత జాతీయగేయంగా ప్రభుత్వం వందేమాతరాన్ని స్వీకరించింది.కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన మొదటి ప్రజా ఉద్యమం వందేమాతర ఉద్యమం. బంకిం చంద్రచటర్జీ రచించిన వందేమాతర గీతం ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చింది. అందువల్ల దీన్ని వందేమాతర ఉద్యమం అన్నారు. లండన్ టైమ్స్, మాన్చెస్టర్ గార్డియన్ లాంటి విదేశీ పత్రికలు కూడా బెంగాల్ విభజనను నిరసిస్తూ వార్తలు ప్రచురించాయి.

అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ కర్జన్ 1905 జూలై 7న, 'పరిపాలనా సౌలభ్యం' పేరిట బెంగాల్ ను రెండు రాష్ట్రాలుగా విభజించాడు. భారతీయులు వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఉద్యమించారు. దీన్నే 'వందేమాతరం ఉద్యమం' అని వ్యవహరించారు. ఉద్యమం లో పాల్గొన్నవాళ్ళు సామూహికంగా బంకిం చంద్ర చటర్జీ వ్రాసిన వందేమాతరం గీతాన్ని గానం చేసేవారు. వందేమాతర ఉద్యమం బెంగాల్కు పరిమితం కాకుండా దేశ వ్యాప్తమైంది. మొదట్లో ఈ ఉద్యమం సురేంద్రనాథ్ బెనర్జీ వంటి మితవాదుల నేతృత్వంలో జరిగినా క్రమంగా అతివాద, తీవ్రవాద నాయకత్వానికి మరలింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# బీసీకే బీజేపీఎల్పీ పోస్ట్!

■ పరిశీలనలో పాయల్ శంకర్ పేరు ■ ఆదిలాబాద్ ఎమ్మెల్యే వైపే అధిష్టానం మొగ్గు ■ అసెంబ్లీ సమావేశాల్లోనే స్పష్టమైన సంకేతం ■ శాసనసభాపక్ష నేతను త్వరలో ప్రకటించే అవకాశం

**-ఫిరోజ్ ఖాన్ 9640466464**

జనతాపార్టీ తెలంగాణలో ఎనిమిది స్థానాలకు మాత్రమే పరిమితమైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి అత్యధికంగా 4 స్థానాలను కైవసం చేసుకున్నది. అయితే ఇప్పటికే అన్ని పార్టీలు తమతమ శాసనసభాపక్ష నేతలను ప్రకటించగా, బీజేపీ ఇప్పటికీ పెండింగ్ లోనే ఉంచింది. బీసీ నినాదంతో ముందుకెళ్లడంతో శాసనసభాపక్ష నేతను కూడా బీసీనే ఎన్నుకోవాలని అధిష్టానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఢిల్లీ హై కమాండ్, రాష్ట్ర నాయకత్వం మధ్య చర్చలు నడుస్తుండగా, పాయల్ శంకర్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. బీసీని కాదనుకుంటే నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పేరును ఖరారు చేసే అవకాశం కనిపిస్తున్నది.

**ఉమ్మడి ఆదిలాబాద్ నుంచే..**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి బీజేపీ నాలుగు స్థానాలను గెలుపొందింది. మొత్తం పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగింటిని కైవసం చేసుకున్నది. ఆదిలాబాద్ నుంచి పాయల్ శంకర్, నిర్మల్ నుంచి ఏలేటి మహేశ్వర్ రెడ్డి,



ప్రధానంగా వినిపిస్తున్నాయి. ముధోల్ నుంచి గెలిచిన రామారావు పటేల్ ఓబీసీ కావడం, ఆయన పార్టీలు మారి బీజేపీలోకి రావడంతో ఆయన పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిసింది. బీజేపీ నుంచి గెలిచిన ఏకైక బీసీ ఎమ్మెల్యే కావడం పాయల్ శంకర్ కు కలిసొస్తున్నది. ఆయన దశాబ్దంన్నర కాలంగా బీజేపీలోనే ఉంటున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని కాపాడుతూ వస్తున్నారు. బీసీని కాదనుకుంటే నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి అవకాశమివ్వనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. అందుకే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిర్వహించిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లో పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డికే ఎక్కువగా మాట్లాడడానికి అవకాశమిచ్చినట్లు తెలుస్తున్నది.

రాజాసింగ్ పై విముఖత

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సీనియర్ నాయకులంతా ఓటమి పాలయ్యారు. గోషామహల్ నుంచి ఒక్క రాజాసింగ్ మాత్రమే విజయం సాధించారు. అయితే మొదట బీజేపీఎల్పీ నేత పోస్టు తనకే అని ప్రచారం జరిగింది. అయితే రాష్ట్ర నాయకత్వం అందుకు విముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది. సిటీలో ఒక్క సీటు మాత్రమే గెలుపొందడం, రాజాసింగ్ గోషామహల్ కే పరిమితం కావడం, హిందూత్వ ఎజెండా తప్ప ఇతర అంశాలపై పట్టు లేకపోవడం, తెలుగు సరిగా మాట్లాడరాకపోవడంతో ఆయనకు బాధ్యతలు అప్పగించవద్దని భావిస్తున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు తనను కాదని ఇతరులకు బీజేపీఎల్పీ పోస్ట్ ఇవ్వాలని భావిస్తే.. పాయల్ శంకర్ కు ఇవ్వాలని రాజాసింగ్ ప్రతిపాదించినట్లు సమాచారం.

**సామాజిక సమీకరణాలతో..**

ఎన్నికల సమయంలో మెజార్టీ సీట్లు సాధిస్తే బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. దీంతోనే గత ఎన్నికల కంటే బీజేపీ ఓటు శాతాన్ని రెట్టింపు చేసుకుందనే వాదనా ఉన్నది. ఈ నేపథ్యంలో బీజేపీఎల్పీ నేతగా బీసీని ఎన్నుకోకుంటే విమర్శలు వచ్చే ప్రమాదమున్నది. దీంతో అధిష్టానం ఆ పోస్టు కోసం బీసీ ఎమ్మెల్యే అయిన పాయల్ శంకర్ వైపే ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పాయల్ శంకర్ మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయనకు రాష్ట్ర, జాతీయ నాయకత్వంతోనూ మంచి సంబంధాలున్నాయి. సామాజిక, రాజకీయ పరిణామాలను పరిశీలించడంతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి చేకూరేలా అధిష్టానం అడుగులు వేస్తున్నది.

# నేడు అమిత్ షా రాక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ 28 డిసెంబర్ 2023న కొంగర కలాన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శ్లోక కన్వెన్షన్ లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నది. ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు. బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శులు, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ ఛుగ్, సునీల్ బన్సల్, బిజెపి జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర సహ ఇంచార్జ్ శ్రీ అరవింద్ మీనన్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఇంచార్జ్ పార్లమెంటు సభ్యులు ప్రకాష్ జవడేకర్ తదితరులు పాల్గొంటున్నారనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. అమిత్ షా శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి నోవాటెల్ హోటల్ చేరుకున్న అనంతరం అక్కడి నుండి చార్మినార్ వద్ద నున్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటారు. ఇక్కడి నుండి కొంగర గ్రామానికి చేరుకొని బిజెపి రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం బిజెపి నుండి గెలిచిన శాసనసభ్యులతో సమావేశం కానున్నారు.
బిజెపి రాష్ట్ర స్థాయి సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొంటాతయారీఅసెంబ్లీ ఎన్నికల సమీక్ష , రానున్న పార్లమెంట్ ఎన్నికల తయారీ, భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తయారు కావాలని సంకల్పిస్తూ వికాసిత్ భారత్(సంకల్ప యాత్ర), అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట(అయోధ్య సందర్శన) తదితర అంశాలపై చర్చిస్తారు.



చండీగఢ్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం ఉదయం రెజ్లర్ల తో భేటీ అయ్యారు. ఆయనతో సమావేశమైన వారిలో ప్రముఖ

## ఎన్నికల వివాదం వేళ..
# రెజ్లర్లతో రాహుల్ గాంధీ భేటీ

రెజ్లర్ బజరంగ్ పునియా వేధించినట్లు ఆరోపణలు, ఆ తర్వాత ఎన్నికల వ్యవహారంతో భారత రెజ్లింగ్ సమాఖ్య చుట్టూ వివాదాలు ముసురుకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై పునియా మీడియాతో మాట్లాడారు. ఆయన మా రెజ్లింగ్ రొటీన్ను చూసేందుకు వచ్చారు. మాతో పాటు రెజ్లింగ్ కూడా చేశారు అని తెలిపారు. ఇటీవల జరిగిన రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, భాజపా ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్సింగ్ విజయం సాధించారు. ఇది రెజ్లర్లను తీవ్ర నిరాశకు గురిచేసింది. సంజయ్ ఎన్నికపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికే సాక్షి మలిక్ రిటైర్మెంట్ ప్రకటించగా.. బజ్రంగ్ పునియా, వీరేందర్ యాదవ్ పద్మశ్రీ అవార్డులను వాపస్ చేశారు. ఖేల్రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు వినేశ్ ఫొగాట్ ప్రకటించారు. ఇదిలా ఉంటే.. కొత్తగా ఎన్నికైన సమాఖ్య పాలక మండలిపై కేంద్ర క్రీడా శాఖ వేటువేసిన సంగతి తెలిసిందే. అండర్-15, అండర్-20 జాతీయ రెజ్లింగ్ పోటీలను హడావుడిగా నిర్వహించేందుకు సిద్ధం కావడాన్ని తప్పుపడుతూ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో తాను రెజ్లింగ్ వ్యవహారాల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు బ్రిజ్ భూషణ్ ప్రకటించారు. క్రీడారాజకీయాలకు దూరంగా ఉంటానని వెల్లడించారు.

# ఆర్మీ జోలికి వస్తే ఊరుకోం

## ప్రతి సైనికుడు మా కుటుంబ సభ్యుడే



- ఇది ప్రతి భారతీయుడి భావన ఇదే
- జమ్మూలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

శ్రీనగర్: ఇటీవల జమ్మూ కశ్మీర్ లో పూంఛ్ జిల్లాలో జవాన్లు ప్రయాణిస్తున్న రెండు సైనిక వాహనాలపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భద్రతా పరిస్థితులను సమీక్షించేందుకు రక్షణమంత్ర రాజ్నాథ్ సింగ్ బుధవారం జమ్మూలో పర్యటించారు. ఈ సందర్భంగా సైనికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశంలోని ప్రతి సైనికుడు మన కుటుంబ సభ్యుడితో సమానం. ప్రతి భారతీయుడి భావన ఇదే. మీకు చెడుచేయాలని చూస్తే సహించేది లేదు. అలాంటి దాడుల్ని అడ్డుకోవడంలో భద్రతా, నిఘా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. మీరంతా ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారని తెలుసు. మీ ధైర్యసాహసాలు, త్యాగాలు వెలకట్టలేనివి. ఒక సైనికుడు అమరుడైతే.. మేమిచ్చే పరిహారం ఆ నష్టాన్ని పూడ్చలేదు. ప్రభుత్వం మీ వెంటే ఉంటుంది. మీ భద్రత, సంక్షేమం మాకు అధిక ప్రాధాన్యం. అని మంత్రి అన్నారు. కాగా, ఇటీవలి ఆపరేషన్లలో లోపాలకు సంబంధించి బ్రిగేడియర్ స్థాయి అధికారి విచారణను ఎదుర్కొంటున్నారు. మరోపక్క పూంఛ్ జిల్లాలో కస్టడీలో ఉన్న ముగ్గురు పౌరులు మృతి చెందిన ఘటనలో ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. మరోపక్క సైనిక వాహనాలపై దాడి వంటి ఘటనల నేపథ్యంలో కేంద్రమంత్రి పర్యటన జరుగుతోంది. జమ్మూలోని రాజ్భవన్లో ఉన్నతస్థాయి భద్రతా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు.

# దుకాణాల పేర్లలో 60% కన్నడ ఉండాల్సిందే

- ఇప్పటికే కర్నాటక ప్రభుత్వం నిబంధనలతో ఆదేశాలు..
- నిబంధనకు మద్దతుగా కర్ణాటక రక్షణ వేదిక చేపట్టిన ర్యాలీలు
- బెంగళూరులో జరుగుతున్న ర్యాలీలలో ఉద్రిక్తం
- ఫిబ్రవరి చివర నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించిన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



బెంగళూరు: వాణిజ్య వ్యాపార సంస్థల నామఫలకాల్లో 60శాతం కన్నడ అక్షరాలే ఉండాలన్న నిబంధనను అమలు చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి ఆదేశాలు కూడా జారీ చేసింది. దీనికి మద్దతుగా కర్ణాటక రక్షణ వేదిక రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు చేపట్టింది. ఇందులో భాగంగా బెంగళూరులో నిర్వహించిన ర్యాలీలు ఉద్రిక్తతకు దారితీశాయి. కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పలు ప్రాంతాల్లో రెచ్చిపోయిన ఆందోళనకారులు.. హోటళ్లు, దుకాణాలపై ఆంగ్లంలో ఉన్న నామఫలకాలను తొలగించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. కన్నడలో నామఫలకాలకు సంబంధించి బెంగళూరు నగరపాలక సంస్థ ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండు చేస్తూ కర్ణాటక రక్షణ వేదిక కార్యకర్తలు బెంగళూరులో ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో నగరంలోని పలు దుకాణాల నామఫలకాలు తొలగించేందుకు యత్నించారు. హోటళ్లు, పలు దుకాణాల బయట ఆంగ్లంలో ఉన్న బోర్డులను ధ్వంసం చేశారు. మరికొన్ని షాపుల పేర్లపై నల్లరంగు చల్లారు. ఆందోళనకారుల చర్యలను అడ్డుకున్న పోలీసులు.. వారిని కస్టడీలోకి తీసుకున్నారు.
ఈ వివాదంపై బృహత్ బెంగళూరు మహానగర సంస్థ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ స్పందించారు. ఈ ఆదేశాలు ఫిబ్రవరి 28 నుంచి అమల్లోకి వస్తాయని, వాటిని పాటించకుంటే సంస్థలపై చర్యలు ఉంటాయన్నారు. వివిధ వాణిజ్య సంస్థలు కన్నడ భాషలో బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కర్ణాటక రక్షణ వేదిక చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కన్నడ భాషకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. వాణిజ్య సంస్థలు, దుకాణాల నామఫలకాల్లో 60శాతం కన్నడ అక్షరాలే ఉండాలని ఆదేశించింది. అయితే ఈ నిబంధన ఫిబ్రవరి చివర నుంచి అమల్లోకి రానున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. వ్యాపారులంతా వీటిని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.



# కిలో రూ.25కే భారత్ బ్రాండ్ రైస్

## సామాన్యులకు అందుబాటు ధరలో బియ్యం

- విక్రయించేందుకు కేంద్రం సత్వర చర్యలు
- గత ఏడాదితో పోలిస్తే నిత్యావసరాల ధరలు 14.1శాతం పెరుగుదల
- ఇప్పటికే సెనగపప్పు గోధుమ పిండి విక్రయాలు

డిల్లీ: దేశంలో ఆహార పదార్థాలను సామాన్యులకు అందుబాటు ధరల్లో అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే భారత్ బ్రాండ్ పేరుతో పప్పు, గోధుమ పిండిని విక్రయిస్తోన్న విషయం తెలిసిందే. ఇక నుంచి బియ్యాన్ని కూడా డిస్కౌంట్ ధరకు విక్రయించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే భారత్ రైస్ పేరుతో కిలో బియ్యాన్ని రూ.25కే విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా రిటైల్ స్టోర్లలో సగటున కిలో బియ్యం ( ధర క్రితం ఏడాదితో పోలిస్తే 14.1శాతం పెరిగింది. దీంతో అందుబాటు ధరలో బియ్యాన్ని అందించేందుకు కేంద్రం.. భారత్ రైస్‌ను తీసుకురానున్నట్లు సమాచారం.
నాఫెడ్, ఎన్సీసీఎఫ్, కేంద్రీయ భండార్, మొబైల్ వ్యాన్ల ద్వారా రాయితీ ధరకు బియ్యం విక్రయాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ బ్రాండ్ కింద రూ.60కే కిలో శనగపప్పు రూ.27.50కే కిలో గోధుమ పిండి ని విక్రయిస్తోన్న విషయం తెలిసిందే. నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ( నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా దేశంలోని 2వేల రిటైల్ పాయింట్లలో వీటిని విక్రయిస్తున్నారు. వీటిలాగే భారత్ రైస్ విక్రయాలు కూడా చేపట్టనున్నట్లు సమాచారం.
అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు ఇటీవల కేంద్రం పలు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. బాస్మతియేతర రకాల ఎగుమతులపై నిషేధం విధించింది. అటు బాస్మతి బియ్యంపైనా ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. టన్ను ధర 1200 డాలర్లకంటే తక్కువ ధర ఉన్న బాస్మతి బియ్యం ఎగుమతులను నిషేధించింది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## ఐదుగురు అమలాపురం వాసుల మృతి


- టెక్సాస్ హైవేపై జాన్సన్ కౌంటీలో ఘటన
- బాధిత కుటుంబానికి తానా అవసరమైన సాయం
- ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన తానా సభ్యులు



టెక్సాస్: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టెక్సాస్ హైవేలో జరిగిన ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్కు చెందిన ఐదుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. జాన్సన్ కౌంటీలో ఉన్న 67వ నంబరు హైవేపై మినీవ్యాన్ను ఓ ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఐదుగురు ఆంధ్రప్రదేశ్కు చెందిన అమలాపురం వాసులుగా తెలుస్తోంది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి ఎలా ఉందన్నది ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదంపై తానా సభ్యులు మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అవసరమైన సాయం అందిస్తామని తెలిపారు. అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ సూచన మేరకు తానా ట్రెజరర్ అశోక్ కొల్లా, ఫౌండేషన్ ట్రెజరర్ పోలవరపు శ్రీకాంత్.. ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.

## తైవాన్.. చైనాలో...
# భాగంకాక తప్పదు

- తైవాన్‌ను చైనా నుంచి వేరు కానీయం అంటూ భీషణ ప్రతిజ్ఞ
- 2027లో తైవాన్‌పై దండయాత్రకు సిద్ధం కావాలని పిలుపు
- మరోమారు భగ్గుమన్న చైనా, తైవాన్ మధ్య విభేదాలు
- జనవరి 13న దేశంలో ఎన్నికలకు సిద్ధమవుతున్న తైవాన్
- చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్



బీజింగ్: చైనా , తైవాన్ మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తైవాన్ తమ దేశంలో విలీనంకాక తప్పదని చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ వ్యాఖ్యానించారు. జనవరిలో ఈ ద్వీపంలో ఎన్నికలు జరగనున్న తరుణంలో జిన్పింగ్ నుంచి ఇటువంటి స్పందన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాను పాలించిన మావో 130వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మాతృభూమితో పునరేకీకరణ జరగాలి. అది అనివార్యం. తైవాన్ను చైనా నుంచి వేరు కానీయం. తైవాన్ జలసంధి అంతటా శాంతియుత సంబంధాలను ప్రోత్సహించాలి అని జిన్పింగ్ ప్రతిజ్ఞ చేశారు. తైవాన్ విషయంలో బీజింగ్ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. త్వరలో అక్కడ జరగబోయే ఎన్నికలు, తైవాన్పై బలప్రయోగం వంటి అంశాలను ఆయన ప్రస్తావించలేదు. చైనా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న తైవాన్ . జనవరి 13న దేశంలో ఎన్నికలకు సిద్ధమవుతోంది. 2027లో తైవాన్పై దండయాత్రకు చైనా సిద్ధంగా ఉండాలని షీ జిన్పింగ్ ఆదేశించినట్లు అమెరికా సైనిక వర్గాలు చెబుతున్న వేళ ఈ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ నేత లయ్ చింగ్-టే ఈ ఎన్నికల్లో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనాలున్నాయి. తైవాన్లో ఎన్నికలు తమ అంతర్గత వ్యవహారమని చైనా వాదిస్తోంది. తన విధానాలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతిసారి తైవాన్ మీదకు యుద్ధవిమానాలు, నౌకలను పంపి చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. కొద్దిరోజుల క్రితం తైవాన్ భవిష్యత్తు అభివృద్ధికి బ్లూప్రింట్గా చెబుతున్న ఓ ప్లాన్ను చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ విడుదల చేసింది. తైవాన్తో సమగ్ర అభివృద్ధికి ఫుజియాన్ను ప్రత్యేక జోన్గా మారుస్తానని పేర్కొంది.

## 200 యూనిట్లలోపు
# కరెంటుకు బిల్లు కట్టకండి

- బిల్లు కట్టనవసరం లేదని కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు
- పెన్షన్లు అందుతున్న వారి నుంచీ దరఖాస్తులు స్వీకరించడం ఎందుకు ?
- పెన్షన్లు తీసుకుంటున్న 44 లక్షల మందికి జనవరి 1 నుంచి రూ. 4 వేలకు పెంచి ఇవ్వాలి
- ఉన్న రేషన్ కార్డులకే పథకాలని సీఎం ప్రకటించడం విడ్డూరం
- కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి... తద్వారా ఎక్కువ మందికి పథకాల్లో లాభాలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగానికి బిల్లు కట్టాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిందని, కాబట్టి 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న విద్యుత్తుకుగానూ బిల్లులు వచ్చిన వారు బిల్లు కట్టవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు అన్నారు. కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తరఫున కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ప్రకటనే కాబట్టి ప్రజలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిజామాబాద్ రూరల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్, మాజీ జడ్పీటీసీ అయిత ఫిలిప్ - సుజ దంపతుల ఆహ్వానం మేరకు బుధవారం నాడు వారి నివాసంలో కవిత గారు క్రిస్మస్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ.. సంక్షమ పథకాలు అందాలంటే దరఖాస్తు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, ఈ క్రమంలో రెండు మూడు అంశాలపై ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 44 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని, వారికి ఎటువంటి దరఖాస్తు అవసరం లేకుండా రూ. 2 వేల పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచే అవకాశం ఉన్నప్పటికీ పెంచకుండా మళ్లీ దరఖాస్తులు ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ గ్రామాల్లో ప్రజలు లైన్లు కట్టే పరిస్థితి ఎందుకు తీసుకోస్తున్నారని అడిగారు. మళ్లీ దరఖాస్తులు కోరడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పెన్షన్ అందుకుంటున్న 44 లక్షల మందికి జనవరి 1 నుంచి రూ. 4 వేలకు పెంచి పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులకే పథకాలు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కొత్త కార్డులు జారీ చేసిన తర్వాత పథకాలను వర్తింపజేస్తే అందరికి పెద్ద ఎత్తున లాభం జరుగుతుందని అన్నారు. కాబట్టి రేషన్ కార్డులకు దరఖాస్తులను త్వరగా స్వీకరించి కార్డులు జారీ చేసి పథకాలు ఇస్తే బాగుంటుందని చెప్పారు. రేషన్ కార్డులు తక్షణమే ఎందుకు జారీ చేయడం లేదన్న ప్రశ్న ప్రజల నుంచి ప్రస్తోందని అన్నారు.

# తెలంగాణ ఆర్ట్ సొసైటీ ఆవిర్భావం

- సృజనాత్మకతకు వేదిక
- అట్టడుగు స్థాయిలో ఉన్న ఆర్టిస్టులను ఆదుకుంటాం
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టిస్టులకు న్యాయం
- తెలంగాణ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు భాష్యం యదు మోహన్
- కళాకారుల గౌరవాన్ని పెంచేందుకే తెలంగాణ ఆర్ట్ సొసైటీ
- సీనియర్ కళాకారుడు డివి రమణ
- పేద ఆర్టిస్టుల అభివృద్ధికి తెలంగాణ ఆర్ట్ సొసైటీ కృషి చేయాలి
- సీనియర్ ఆర్టిస్ట్ నందాల (పెయింటర్) శ్రీనివాస్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా తెలంగాణ ఆర్ట్ సొసైటీ ఆవిర్భవించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిస్ట్ లు. పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్ట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు భాష్యం ఏదో మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడవ ప్రభుత్వం (కాంగ్రెస్) అధికారంలోకి రావడం అభినందనీయం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. సామాజిక స్పృహ గల విద్యార్థిగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి జీవన పయనం ఆర్టిస్టుగా కొనసాగిన జెడ్పిటిసిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలుపొంది పీసీసీ అధ్యక్షునిగా నియమితులై అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పనితీరును గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిందనీ, రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల యావన్మంది ఆర్టిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే ఆర్టిస్ట్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలక భూమిక పోషించే కళాకారుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అని చెప్పక తప్పదు. సమాజానికి మరింత సేవలందించాలన్న సదుద్దేశంతో రాష్ట్రంలో నూతనంగా తెలంగాణ ఆర్ట్ సొసైటీని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ముఖ్యమైన సందర్భంగా మన రాష్ట్రంలోని ప్రతిభావంతులైన చిత్రకారుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. సీనియర్ ఆర్టిస్ట్ డివి రమణ మాట్లాడుతూ కళల పట్ల తెలంగాణ ఆర్ట్ సొసైటీ అంకితభావం శక్తివంతమైన సృజనాత్మక సమాజాన్ని పెంపొందించడంలో నిబద్ధత, నీతి నిజాయితీగా నిజంగా స్ఫూర్తిదాయకం ముందుకు సాగుతాం. తెలంగాణ ఆర్ట్ సొసైటీ కళాత్మక వ్యక్తీకరణకు, ఆవిష్కరణకు సహకారానికి వెలుగుగా మారాలనేది మా సంస్థ(తెలంగాణ ఆర్ట్ సొసైటీ) ఆకాంక్ష అని, ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ ఆర్టిస్ట్ నంద్యాల (పెయింటర్) శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకి ప్రభుత్వ పనులు తగ్గించాలని ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన ఆర్టిస్టులకు ప్రభుత్వ పనులు అప్పగించాలని కోరారు. కళాకారులు నైపుణ్యత పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రముఖ మహిళా ఆర్టిస్ట్ కాసుల పద్మావతి మాట్లాడుతూ ఆర్టిస్టు రంగంలో సైతం మహిళలు ఎందరో ఉన్నారని వారందరినీ ప్రోత్సహించేందుకు తెలంగాణ ఆర్ట్ సొసైటీ కృషి చేయాలని కోరారు. సీనియర్ ఆర్టిస్టులు సత్యం, కరుణ ఆర్ట్స నాగేందర్, సీనియర్ ఆర్టిస్ట్, మధు (వరంగల్), మాతంగి మల్లేష్, ఇబ్రహీం, కే అశోక్, శివాజీ, బాసిత్, రామకృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

# నేడు శ్రీవారి ప్రణయకలహ మహోత్సవం

తిరుమల మేజర్ న్యూస్: శ్రీ వేంకటేశ్వరస్వామివారు తన దేవేరులతో కలిసి పాల్గొనే కలహ శృంగారభరితమైన ప్రణయ కలహ మహోత్సవం గురువారం తిరుమలలో జరుగనుంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం 4 గంటలకు స్వామివారు, అమ్మవార్ల ఉత్సవమూర్తులు బంగారు పల్లకీలపై వేరువేరుగా వైభవోత్సవ మండపం నుండి ఊరేగింపుగా బయలుదేరి శ్రీ వరాహస్వామి ఆలయం వద్ద ఒకరికొకరు ఎదురేగుతారు. ఇక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల తరఫున వేరువేరుగా ఆళ్వారు దివ్యప్రబంధంలోని పాశురాలను స్తుతిస్తారు. ఆ తరువాత అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేసిన అనంతరం ఒకరిపై ఒకరు పూలబంతులను విసరడం, స్వామివారు పుష్పఘాతం నుండి తప్పించుకోవడం వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో ఈ ప్రణయకలహ మహోత్సవం నిర్వహిస్తారు.

సూర్య
విజయవాడ
గురువారం
28 డిసెంబర్ 2023





## తెలుగు మహాసభలను విజయవంతం చేయండి

రాజమండ్ర, బ్యూరో ప్రతినిధి: రాజమండ్రలో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని డాక్టర్ కేశిరాజు రాంప్రసాద్ కోరారు. తెలుగు మహాసభలకు ఆహ్వానించేందుకు ప్రముఖ రాజకీయ వేత్త, మాజీ మంత్రి వర్యులు చేగొండి హర రామ జోగయ్య పాలకొల్లు లోని వారి స్వగృహంలో కలసి ఆంధ్ర సారస్వత పరిషత్తు చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలకు విచ్చేయ వలసిందిగా కోరుతూ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థలు అధిపతి శ్రీ చైతన్య రాజు పక్షాన ఆహ్వాన పత్రిక ను అందజేయడం జరిగింది. జోగయ్య కూడా రాజమహేంద్రవరం లో జరుగనున్న తెలుగు మహాసభలు విజయవంతం కావాలని ఆశిస్తున్నాను అని హితవు పలికారు. తదనంతరం అక్కడే ఉన్న ప్రముఖ జనసేన నేత చేగొండి సూర్య ప్రకాష్ బాబు కూడా ఆహ్వాన పత్రిక అందజేసి సభలకు విచ్చేయ వలసిందిగా ఆహ్వానం పలకడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలకొల్లు - ఆంధ్ర సారస్వత పరిషత్తు సభ్యులు యర్రంశెట్టి వేంకట రత్నం నాయుడు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, చేగొండి రంగారావు పాల్గొనగా, ప్రచార కార్యదర్శి డా పెద్దిరాజు కోలాటి తదితరులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలోని బార్ (న్యాయవాదుల) అసోసియేషన్ అవరణ లో వారి సభ్యుల సమక్షంలో లో ముప్పాళ్ళ సుబ్బారావు బార్ అసోసియేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, వాడ్రేవు మల్లపు రాజు, సూరపరెడ్డి తాతారావు, అప్పన వెంకటేశ్వరరావు జే.ఎన్. నెహ్రూ, టిఎస్ఆర్ మూర్తి ల సమక్షంలో ఈరోజు ఆంధ్ర సారస్వత పరిషత్ రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు జనవరి ఐదు ఆరు ఏడు తేదీలలో జరిగే కరపత్రికలు ఆవిష్కరించబడ్డాయి.

ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తామంత సభలు విజయవంతం కావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సంచాలకులు కేసిరాజు రాంప్రసాద్ శోభాయాత్ర సంచాలకులు సుమేధా వెంకట్ రాజు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట్ల కనకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏపీపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

● రాష్ట్ర రాజకీయాలపై షర్మిల ఆలోచన ఏంటి? ● తెలంగాణ గెలుపు జోష్‌తో ఏపీలోనూ సత్తా చాటాలని నిర్ణయం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కర్ణాటక, తెలంగాణలో గెలువు తర్వాత దక్షిణాదిన బలం పెంచుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. పదేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌పైనా ఫోకస్ చేస్తోంది. ఏపీ కాంగ్రెస్ నేతలతో అధిష్టానం సమావేశమైంది. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు చర్చించారు. ప్రధానంగా వైయస్ షర్మిల ఎపిసోడ్కు సంబంధించి క్లారిటీ రానుంది. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం సంగతి పక్కనబెడితే అసలు ఏపీ రాజకీయాలపై షర్మిల ఆలోచన ఏంటి? అన్నది తెలియాల్సి వుంది. తెలంగాణలో విజయం తర్వాత ఏపీపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ పెంచింది. ఏపీలోనూ వుంజుకుని వునరుత్తేజం వచ్చేలా కృషి చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ దిశగా పయనించేందుకు ఏపీ కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరువుతోంది. ఇప్పటికే ఏపీ కాంగ్రెస్ ఇన్చార్జ్గా మాణిక్కం ఠాకూర్కు బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలోనే బుధవారం ఏపీ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ అధిష్ఠానం కీలక భేటీ నిర్వహించింది. ఈ సమావేశానికి ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఇంఛార్జ్ మాణిక్కం ఠాగూర్, సీడబ్ల్యుసీ సభ్యుడు రఘువీరారెడ్డి, కేవీపీ రామచంద్రరావు, చింతా మోహన్, కొప్పుల రాజు, జేడీ శీలంతోపాటు పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరగనున్న ఏపీ కాంగ్రెస్ నేతల సమావేశంలో వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు.

అధిష్ఠానం కీలక నిర్ణయాలు : ఏపీలో కాంగ్రెస్ బలోపేతం, ఇండియా కూటమి పొత్తులు, చేరికల అంశాలపైనా అధిష్ఠానం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. అదేసమయంలో వైఎస్ షర్మిల ఎపిసోడ్పై క్లారిటీ రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే అంశంపై స్పందించారు ఏపీ కాంగ్రెస్ చీఫ్ గిడుగు రుద్రరాజు. షర్మిల చేరికపై హై కమాండ్ నిర్ణయం తీసుకుంటుందని.. ఆమె చేరిక ఏపీ కాంగ్రెస్కు బూస్టప్ అవుతుందన్నారు గిడుగు రుద్రరాజు. ఇదిలావుంటే వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భవిష్యత్ ఎంటన్నది ఆసక్తిగా మారుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి కండిషన్స్ లేకుండా కాంగ్రెస్కు మద్దతిచ్చి బరి నుంచి తప్పుకున్నారు. అయితే అంతకుముందు కాంగ్రెస్లో వైఎస్ఆర్టీపీ విలీనంపై పలుమార్లు చర్చలు జరిగినా ఫలించలేదు. కానీ సార్వత్రిక ఎన్నికల వేళ షర్మిల టాపిక్ మరోసారి తెరపైకి వస్తోంది. షర్మిల పొలిటికల్ ఫ్యూచర్పై ఆమె ఏం ఆలోచిస్తున్నారనే అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో జరగనున్న ఏపీ కాంగ్రెస్ నేతలతో హైకమాండ్ చర్చల్లో షర్మిల ఎపిసోడ్పై ఫోకస్ చేసే అవకాశం ఉంది. నిజానికి గతంలో కాంగ్రెస్తో జరిపిన చర్చల సమయంలోనే పార్టీని విలీనం చేసి.. ఏఐసీసీలో కీలక పదవిని షర్మిల ఆశించినట్లు తెలిసింది. దానికి తగ్గట్లుగానే.. తెలంగాణ ఎన్నికలు ముగిసిన తర్వాత ఏపీపై ప్రత్యేక దృష్టి పెట్టి షర్మిలను రంగంలోకి దింపాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోంది. అందుకు షర్మిల కూడా ఇంటర్నల్గా కాంగ్రెస్ అధిష్టానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. దాంతో షర్మిలకు కీలక బాధ్యతలు అప్పగించాలన్న డెసిషన్కు హైకమాండ్ వచ్చినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఆ దిశగానే ఢిల్లీలో జరిగే నేటి ఏపీ కాంగ్రెస్ నేతల కీలక సమావేశంలో ఓ క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది. మొత్తంగా ఆంధ్రప్రదేశ్పై దశాబ్దకాలం తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ గట్టిగానే ఫోకస్ చేస్తోంది. తెలంగాణ గెలువు జోష్తో ఏపీలోనూ సత్తా చాటాలని భావిస్తోంది. అటు షర్మిల రాజకీయం కూడా కీలకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ పాలిటిక్స్పై ఢిల్లీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు?. షర్మిల ఎలా రెస్పాండ్ అవుతారన్నది చూడాలి మరి.

## శిద్దా సుధీర్ కుమార్‌కు జాతీయ స్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డ్



బెంగుళూరు... బెంగుళూరు నేషనల్ కన్వెన్షన్ నాట్ కాన్ 2023 జూనియర్ చాంబర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హోటల్ హిల్టన్ జరిగిన వేడుకలలో కర్ణాటక లేబర్ మినిస్టర్ శ్రీ సంతోష్ జి ముఖ్య అతిధిగా పాల్గొన్న టూ బిజినెస్ ఇండస్ట్రియల్ ప్రొఫెషనల్ అవార్డ్ వేడుకలలో జూనియర్ చాంబర్ ఇండియా జాతీయ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్.కార్తికేయ చేతుల మీదగా శిద్దా సుధీర్ కుమార్ ఉత్తమ బిజినెస్మేన్ అవార్డ్ ను అందుకున్నారు. .ఈ సందర్భంగా జె.సి.ఐ ప్రతినిధులు మాట్లాడుతూ యువ పారిశ్రామిక వేత్తగా ఉత్తమ విజయాలు సాధించి,సేవా రంగాలలో విశేష సేవలు అందించిన, ఎంతో మందికి ఉపాధి కల్పించి పారిశ్రామిక రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన పారిశ్రామిక వేత్తగా శిద్దా సుధీర్ కుమార్‌కు జాతీయ స్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్మేన్ అవార్డ్ అందచేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.జె.సి.ఐ అమలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయుతను అందించేందుకు తప్పక కృషి చేస్తానని టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ తెలిపారు. అనంతరం జె. సి.ఐ ప్రతినిధులు శిద్దా సుధీర్ కుమార్ కు శాలువాతో సత్కరించి మెమోంటో అందచేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ జె..ఎఫ్.ఎస్ కార్తికేయన్,ఐ. ఎమ్.ఎమ్.పాస్ట్ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్.అంషూ షరాఫ్,ఎస్.ఎమ్.ఏ.నేషనల్ అడ్వైజర్ జె.ఎఫ్.ఎస్ రాఖీ జైన్, పాస్ట్ నేషనల్ చైర్మన్ జె.ఎఫ్. ఎస్ సంజయ్ మన్కడ్,ఎస్.ఎమ్.ఏ.నేషనల్ చైర్మన్ జె.ఎఫ్.జి.ప్రమోద్ కుమార్, ఎస్.ఎమ్.ఏ నేషనల్ వైస్ చైర్మన్ ఏరియా-ఏ .జె.ఎఫ్. ఎస్ , ఒంగోలు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ నైనాల రామకృష్ణ జె.సి.ఐ. స్థాయి మరియు సౌత్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రజల స్థిరాస్తుల వివాదాలను పరిష్కరించే అధికారం సివిల్ కోర్టులను తప్పించి రెవెన్యూ ట్రిబ్యునల్స్ కు అధికారాలు కట్టబెట్టే భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కె.వి.వి. ప్రసాద్ అధ్యక్షతన బుధవారం దాసరి భవన్లో ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం నేపథ్యంలో ప్రపంచబ్యాంక్ ఆదేశాలమేరకు కార్పోరేట్ సంస్థలు భూ సేకరణకు అనుకూలంగా నీతి ఆయోగ్ సూచనలమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందన్నారు. రాష్ట్రంలో ఆ చట్టం అమలైతే భూ స్థిరాస్థి దారుల భూహక్కులు హరించబడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై. కేశవరావు మాట్లాడుతూ భూ హక్కుల చట్టంలో ఉన్న అంశాలు పాతవని 1992, 2018లో ప్రభుత్వం చట్టాలు చేయటానికి ప్రయత్నం చేయగా తప్పులు ఉన్నాయని రైతుసంఘాలు వ్యతిరేకించగా వెనక్కి తగ్గారన్నారు. గతంలో 1977-78 సంవత్సరాలలో రైతు సంఘాలు పాస్ బుక్కు, పట్టాలకోసం ఆందోళన చేపట్టగా 83లో ఎన్టీఆర్ ప్రభుత్వం చట్టం చేశారని తెలిపారు. బెంగాల్, కేరళ ప్రభుత్వాలు కౌలుదారులకు అనుభవం వుస్తకం, యజమానులకు వుస్తకాలు ఇచ్చి వీరికి అనుకూలంగా ఉన్నారన్నారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల స్థిరాస్థులను కబ్జా చేయటానికే ఇలాంటి చట్టాన్ని ముఖ్యమంత్రి తెచ్చారని మండిపడ్డారు. ప్రభుత్వం కొత్త కోణంలో దోపిడీ చేస్తుందని తెలిపారు. మూడు చట్టాలకు తిరేకంగా జరిగిన ఉద్యమ స్ఫూర్తితో రైతాంగంలోకి వెళ్ళాలన్నారు. వ్యతిరేక ప్రత్యేక హోదా సాధన కమిటీ కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కాజేసేందుకు రాష్ట్ర భుత్వం తెచ్చిన ఈ చట్టం రద్దు చేసే వరకు ఉద్యమించాలన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేబి సుందర్ మాట్లాడుతూ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా బార్ అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు నామాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లు,స్థలము, ఏదైనా రాబోయే రోజుల్లో ఇది నాదేనా అని మీమాంస పడాల్సిన పరిస్థితి వస్తుందని, భూ హక్కుల చట్టంలో 69 సెక్షన్లు అందులో కొన్ని 7.9.13,37, 46,64 వివాదంతో కూడుకొని, యజమానులకు నష్టాలను కలిగించే సెక్షన్లుగా పరిగణించాలన్నారు. రాష్ట్రంలో 535 సివిల్ కోర్టులు ఉన్నా న్యూ అధికారులతో ఏర్పాటు చేసిన 26 రెవిన్యూ ట్రిబ్యునల్స్ వివాదాలను పరిష్కరించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు న్యాయవ్యవస్థల పరిధిలను తప్పించే అధికారం లేదన్నారు. న్యాయం, ధర్మం కాపాడేందుకు జరిగే పోరాటానికి బార్ అసోసియేషన్ కలిసి వస్తుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ భూహక్కుల చట్టం రద్దు చేయాల్సిందేనన్నారు. అంబానీ, ఆదానీలకు నీతి ఆయోగ్ ద్వారా లాభాలు చేకూర్చేందుకు జగన్ ఇలాంటి చట్టాలు అమలు చేస్తున్నారన్నారు. ఏఐ కెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వెంకట్రెడ్డి. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు యు. వీరబాబు, జాగృతి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాదు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుద్ర నరేంద్ర, రైతు సంఘం ఉపాధ్యక్షులు మర్రావు సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మల్నీడు ఎల్లమందరావు, జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి ఈశ్వరరావు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సింగరేణి ఎన్నికల పోలింగ్

● రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తోన్న ఎన్నికలు

● హైకోర్టు జోక్యంతో ముగిసిన ఎన్నికలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికలు రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్నాయి. హైకోర్టు జోక్యంతో ఈ రోజు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. దాదావు నలభై వేల మంది... 84 పోలింగ్ కేంద్రాలలో, 168 బ్యాలెట్ బాక్సులలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో పదమూడు కార్మిక సంఘాలు బరిలో నిలిచాయి. అయితే ప్రధాన పోటీ మాత్రం సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ, కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ, బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ మధ్య నెలకొంది. అన్ని ప్రాంతాల్లోనూ భారీగా పోలింగ్ నమోదయింది. ఓట్ల లెక్కింపు కాసేపట్లో ప్రారంభం కానుంది. అర్ధ రాత్ర ఫలితాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌తో

# కోకా-కోలా భాగస్వామ్యం పొడిగింపు

● ఐసీసీ దీర్ఘకాల భాగస్వామిగా స్థిరపడిన కోకా-కోలా ● మరో ఎనిమిదేళ్లు తమ భాగస్వామ్యం ఉంటుందని వెల్లడి

● కోకా కోలా నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హర్షం

న్యూఢిల్లీ: మూడు ఫార్మాట్లలో ఐసీసీ వరల్డ్ ఈవెంట్లను కలువుకొని 2031 చివరి వర కు ఎనిమిదేళ్ల ప్రపంచ భాగస్వామ్యాన్ని ప్రకటించడం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), కోకా-కోలా ఆనం దం వ్యక్తం చేశాయి. ఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన అధికారిక సంతకాల కార్యక్రమం ఈ భాగస్వామ్యానికి ఒక చారిత్రాత్మక మైలురాయిని గుర్తించింది, క్రీడల పట్ల కోకా-కోలా నిబద్ధతను ప్రదర్శించింది. ఈ ఎనిమిదేళ్ల భాగస్వామ్యం ఐ సీసీ గ్లోబల్ పార్ట్‌నర్గా 13 సంవత్సరాల (2019 - 2031) మొత్తం కాలక్రమంలో ఒకే బ్రాండ్తో ఐసీసీ రూపొందించుకున్న సుదీర్ఘ-అనుబంధాలలో ఒకటిగా ఈ సహకారాన్ని ధ్రువీకరించింది.ఈ అనుబంధం కోకా-కోలా కంపెనీ బ్రాండ్లు ఎక్స్‌క్లూజివ్ నాన్-ఆల్కహాలిక్ పానీయాల భాగస్వాములుగా మారడాన్ని చూస్తుంది. ఈ ఒప్పందం 2031 చివరి వరకు ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్పు, ఐసీసీ 20 ప్రపంచ కప్ లు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలతో సహా క్రీడలో ఉన్న అన్ని వురుషులు, మహిళల ఈవెంట్లను కలిగి ఉంటుంది. భాగస్వామ్య కాలంలో, ప్రధానమైన రెండు రకాల ఈవెంట్లు ఉంటాయి. ఏటా అంతర్జాతీయ వురు షుల, మహిళల ఈవెంట్ అలాగే ప్రతి రెండు సంవత్సరాలకు ఒక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్ ఉంటా యి.

ఐసిసి చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అనురాగ్ దహియా మాట్లాడుతూ: కోకా-కోలా కంపెనీని ఐసిసి గ్లోబల్ భాగ స్వామిగా తిరిగి స్వాగతిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను, మేం ఎనిమిదేళ్ల భాగస్వామ్యంలోకి ప్రవేశించాం. ఇది ప్రపంచంలోని ప్రముఖ బ్రాండ్లలో ఒకదాన్ని, ప్రపంచం లోని రెండు అతిపెద్ద క్రీడలలో ఒకదాన్ని క లువుతోంది. ఈ దీర్ఘకాలిక సహకారం కొత్త వాణిజ్య యుగానికి నాంది పలుకుతుంది, ఇది క్రీడల కోసం అద్భు తమైన అవకాశాలతో నిండి ఉంది. అమెరికా, వెస్టిండీస్లో వురుషుల 20 ప్రపంచ కప్ మరియు బంగ్లాదేశ్ లో మహిళల ఎడిషన్తో, మేం అపూర్వమైన ప్రపంచ వృద్ధి, మమేకం కోసం సిద్ధంగా ఉన్నాం. ఈ భాగస్వా మ్యం మా క్రీడల విస్తరణను వేడుక చేయడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మా అభిమానుల అనుభవాన్ని మెరుగుపరచడానికి వినూత్న అవకాశాలను కూడా అందిస్తుంది అని అన్నారు.కోకా-కోలా కంపెనీ వీపీ (గ్లోబల్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ మార్కెటింగ్ పార్ట్ నర్షిప్స్) బ్రాడ్ఫోర్డ్ రాస్ మాట్లాడుతూ, గ్లోబల్ స్పోర్ట్స్ భాగస్వామ్యాలకు సంబంధించి మా గొప్ప చరిత్రకు అనుగుణంగా, ఐసీసీతో ఈ విధంగా కలసి పని చేయడం క్రీడా అభిమానులను రిఫష్ చేయడానికి, వారి వినోద అనుభవాలను మెరుగు పరచడానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ప్రజలను ఏకం చేయడానికి క్రీడలకు అపారమైన శక్తి ఉంది. ఈ భాగస్వామ్యం ప్రపంచ క్రికెట్ ఆట పట్ల ఉన్న ఉత్సాహంతో మా బ్రాండ్ అనుబంధాన్ని మిళితం చేయడానికి మాకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. మా విభిన్న పోర్ట్ ఫోలియోతో వినియోగదారులను ఆహ్లాద పరిచేందుకు, అభిమానులకు ప్రత్యేకమైన అనుభవాలను అందించడానికి మేం ప్రయత్నిస్తాం అని అన్నారు.ఇటీవలి ఐసీసీ వురుషుల క్రికెట్ ప్రపంచ కప్ భారతదేశం 2023 సందర్భంగా, థమ్స్ అప్, లిమ్కా స్పోర్ట్జ ప్రత్యే కమైన పానీయాలు, స్పోర్ట్స్ డ్రింక్ భాగస్వాములుగా ఉన్నాయి, ఇవి ఆన్లైన్, ఆఫ్లైన్ అభిమానుల మమే కం, కార్యక్రమాలను యాక్టివేట్ చేశాయి. అదనంగా, స్ప్రైట్ తన ఆకర్షణీయమైన 'ఠండ్ రఖ్' ప్రచారంతో కేంద్ర బిందువుగా మారింది, ఇది అతిపెద్ద ప్రపంచ కప్లో క్రికెట్ అభిమానుల ఉత్సాహాన్ని పెంచడం, కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకుంది.కోక- కోలా ప్రపంచవ్యాప్తంగా స్థానిక క్రీడా ఈవెంట్లు, సంస్థలకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచవ్యాప్తంగా కట్టు బడి ఉంది. కోకా-కోలా కంపెనీకి ఒలింపిక్స్ తో ఎనిమిది దశాబ్దాల అనుబంధం ఉంది. అంతేకాకుండా, నాలుగు దశాబ్దాలుగా, ఇది ఎఫ్ఐఎఫ్ఏ, టి20 ప్రపంచ కప్తో అనుబంధం కలిగి ఉంది. ప్రజలను ఒకచోట చేర్చడానికి, జీవి తాలను మార్చడానికి క్రీడల శక్తిని ఉపయోగిస్తుంది. భారతదేశంలో జరిగిన ఒలింపిక్స్, పారాలింపిక్స్ తో థమ్స్ అప్ ఇటీవలి అనుబంధం, క్రీడలపై కంపెనీకి ఉన్న నమ్మకానికి, రిఫష్ వైవిధ్యం కోసం దాని నిరంతర ప్రయా ణానికి నిదర్శనం అని చెప్పక తప్పదు.

# 7వ తెలంగాణ రాష్ట్ర రెగట్టా ప్రారంభం



హైదరాబాద్: తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న 7వ తెలంగాణ రాష్ట్ర రెగట్టా ఈరోజు ప్రారంభమైంది. ఈ టోర్నీకి హైదరాబాద్, మహబూబ్ నగర్, మేడ్చల్, నారాయణపేట, వికారాబాద్ , వరంగల్ ఆరు జిల్లాల నుంచి 59 ఎంట్రీలు వచ్చాయి. తెలంగాణ ఇప్పుడు సెయిలింగ్లో పవర్హౌస్గా ఉంది. యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈ ఏడాది హైదరాబాద్లోని పలువురు ఉత్సాహవంతులైన యువకులను కొత్త సెయిలర్గా తయారు చేసింది. నగరానికి చెందిన ప్రీతి కొంగర ఆసియా క్రీడల్లో పాల్గొనడం రాష్ట్ర క్రీడా రంగానికి నూతనోత్తేజాన్ని అందించింది. ఈ టోర్నీ ఫలితాలతో జనవరిలో ముంబైలో జరిగే నేషనల్స్లో రాష్ట్రం పోటీ పడే సెయిలర్లను ఎంపిక చేస్తారని ప్రధాన కోచ్, ఆతిథ్య యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు సుహేమ్ షేక్ తెలిపారు. తెలంగాణ స్టేట్ రెగట్టాలో జూనియర్, సబ్ జూనియర్ కేటగిరీలలో 3 ఫ్లీట్లలో పోటీలు జరుగుతాయి. రాష్ట్రానికి చెందిన దేశంలోని పలువురు అగ్రశ్రేణి సెయిలర్స్ ఇందులో పాల్గొంటారు.బాలికల విభాగంలో దేశంలో 1వ ర్యాంక్లో ఉన్న దీక్షిత కొమరవెల్లి, 3వ ర్యాంక్లో ఉన్న లాహిరి కొమరవెల్లి ఈ టోర్నీలో అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు రసూల్పురాలోని ఉద్భవ పాఠశాలలో చదువుతున్నారు. ఇదే పాఠశాలకు చెందిన వికారాబాద్ జిల్లా సెయిలర్ బన్నీ బొంగూర్ సబ్ జూనియర్ బాలురలో దేశంలో నం.5 ర్యాంక్లో ఉన్నాడు. అతనితో పాటు హైదరాబాద్కు చెందిన దేశ 8వ ర్యాంకర్ రిజ్వాన్ మహ్మద్ కూడా ఫేవరెట్లుగా పోటీలో ఉన్నారు. జూనియర్స్లో బాలుర లేజర్ సెయిలింగ్లో టాప్ సీడ్ శ్రవణ్ కత్రావత్ ప్రస్తుతం దేశంలో నం.5 ర్యాంక్లో ఉంది. బాలికల్లో వైష్ణవి వీరవంశం ప్రస్తుత జూనియర్ నేషనల్ ఛాంపియన్. భారత్లో 7వ ర్యాంక్తో ఉన్న ఆమె పోటీ తక్కువగా ఉన్న ఈ విభాగంలో స్వర్ణం గెలిచే అవకాశం ఉంది. ఈ సంవత్సరం టోర్నీలో పెద్ద సంఖ్యలో సెయిలర్స్ పాల్గొంటున్నారు. ప్రస్తుతం గాలులు చాలా తక్కువగా ఉన్నాయి. రాబోయే కొద్ది రోజులు మంచి వాతావరణం ఉంటుందని ఆశిస్తున్నాం. పోటాపోటీగా జరిగే రాష్ట్ర ఛాంపియన్షిప్ కోసం ఎదురుచూస్తున్నాం అని ఇటీవలే తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన దాడీ భోటే అన్నారు.

# సరిపోదా శనివారం

## షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం



నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ రెండోసారి కలిసి పని చేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్లో రాబోతున్న సరిపోదా శనివారంలో నానిని కంప్లీట్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్లో అలరించనున్నారు. డివివి ఎంటర్టైన్మెంట్స్పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్తో ఈ ప్రాజెక్ట్ని నిర్మిస్తున్నారు. గత నెలలో ఈ సినిమా ఒక షూటింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది.
ఈ రోజు, యూనిట్ కొత్త షూటింగ్ షెడ్యూల్ను ప్రారంభించింది. ఇది లెన్తీ షెడ్యూల్ లో ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్లతో పాటు ప్రధాన తారాగణంపై కొంత టాకీ పార్ట్ ని చిత్రీకరించనున్నారు. నాని, ఇతర కీలక తారాగణం షూటింగ్లో పాల్గొంటారు. అన్చెయిన్డ్ వీడియోలో చూపించినట్లుగా, నాని సినిమాలో రగ్గడ్ లుక్లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తుండగా, ఎస్ జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ జేక్స్ బిజోయ్ సంగీతం అందించగా, మురళి జి సినిమాటోగ్రాఫర్. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. పాన్ ఇండియా చిత్రం సరిపోదా శనివారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# విజయ్ ఆంటోనీ హిట్లర్ టీజర్ రిలీజ్



పలు వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటున్న హీరో విజయ్ ఆంటోనీ తన కొత్త సినిమా హిట్లర్‌తో తెరపైకి రాబోతున్నాడు. విజయ్ ఆంటోనీతో గతంలో విజయ్ రాఘవన్ అనే మూవీని నిర్మించిన చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్ గా హిట్లర్ సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డీఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలు. హిట్లర్ సినిమాను యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. ఇవాళ ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. హిట్లర్ టీజర్ ఎలా ఉందో చూస్తే - డిక్టేటర్ లాంటి ఒక రాజకీయ నాయకుడు, అతన్ని వేటాడే ఓ కిల్లర్, ఆ ప్లాన్ ను అడ్డుకుని.. కిల్లర్ ను టార్గెట్ చేసిన ఓ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్... ఈ మూడు పాత్రలను పరిచయం చేస్తూ టీజర్ సాగింది. పోలీస్ ఆఫీసర్ టార్గెట్ రీచ్ అయ్యి కిల్లర్ ను పట్టుకోవడం, అయినా కిల్లర్ నవ్వుతూ కనిపించడం టీజర్ పై ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ లో లవ్ ట్రాక్ కు కూడా ఇంపార్టెన్స్ ఉన్నట్లు చూపించారు. కిల్లర్ గా విజయ్ ఆంటోనీ కొత్త లుక్, క్యారెక్టరైజేషన్ లో కనిపించారు. వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, కెమెరా వర్క్ తో టీజర్ ఆకట్టుకుంది. ప్రజాస్వామ్యం పేరుతో కొందరు పాలకులు నియంతల్లా వ్యవహరిస్తున్నారు. అలాంటి నియంతను ఎదుర్కొనే ఓ సాధారణ పౌరుడి కథే హిట్లర్. ఈ సినిమాను త్వరలోనే పాన్ ఇండియా స్థాయిలో హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో థియేటర్స్ లో రిలీజ్ చేయబోతున్నారు.

# బంపర్ ఆఫర్ కొట్టేసిన త్రిప్తి డిమ్రీ




యానిమల్ మూవీతో త్రిప్తి డిమ్రీ ఓవర్ నైట్ క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఆమె అంతకుముందు కొన్ని మంచి సినిమాల్లో నటించినప్పటికీ, యానిమల్ చిత్రంతో సూపర్ క్రేజ్ ఏర్పడింది. అప్పటి నుండి, త్రిప్తి రాబోయే ప్రాజెక్ట్ల గురించి చాలా పుకార్లు వచ్చాయి. బాలీవుడ్ బిగ్గీ ఆషికీ 3లో త్రిప్తి దిమ్రీ లేడీ లీడ్ రోల్ లో ఎంపికైనట్లు తాజా వార్త. ఈ చిత్రంలో కార్తీక్ ఆర్యన్ హీరోగా కనిపించనున్నారు. ఈ ఫ్రాంచైజీ ప్రేక్షకులలో బాగా ప్రాచుర్యం పొందింది. కార్తిక్ ఆర్యన్ మరియు త్రిప్తి డిమ్రీల కలయికతో ఆషికీ 3 ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. త్రిప్తి డిమ్రీ ప్రభాస్ స్పిరిట్లో భాగమని కొన్ని పుకార్లు వచ్చాయి. అయితే నటి వాటిని తోసివుచ్చింది. బర్ఫీ మరియు లూడో దర్శకుడు అనురాగ్ బసు ఈ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామాకి దర్శకత్వం వహించనున్నారు. -సిరీస్కు చెందిన భూషణ్ కుమార్ ఈ సినిమా ను నిర్మించనున్నారు. అతి త్వరలో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది.

# 29న బద్మాష్ గాళ్ళకి బంపర్ ఆఫర్



నంది అవార్డ్ గ్రహీత రవి చావలి దర్శకత్వంలో, . రమేశ్ కుమార్ గారు నిర్మాత గా రూపొందిన చిత్రం బద్మాష్ గాళ్ళకి బంపర్ ఆఫర్. శాసనసభ చిత్రంతో హీరో గా గుర్తింపు పొందిన ఇంద్రసేన , మ్యాడ్ చిత్రం లో నటించిన సంతోష్ హీరోలు గా ప్రజ్ఞ నయన్, నవీన రెడ్డి హీరోయిన్లుగా నటించారు. డబ్బు కోసం రియల్ ఎస్టేట్ దందా చేసే ఒక వ్యక్తి దగ్గర పని చేసే ఇద్దరు కుర్రోళ్ళు , అతన్నే ఎందుకు కిడ్నాప్ చేశారు. ఆ కిడ్నాప్ లో తెలిసిన రహస్యాలు ఏమిటి. చివరకు వాళ్ళు అనుకొన్న డబ్బు సంపాదించారా లేదా అనే పాయింట్ ఫుల్ కమర్షియల్ ఎలిమెంట్స్ తో సినిమా కథ నడుస్తుంది. మలయాళీ నటి మెర్లిన్ ఫిలిప్, తమిళ నటుడు తారక్, శుభలేఖ సుధాకర్ గారు ప్రత్యేక పాత్రలో నటించారు.
ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు , బెంగళూర్ , టెక్సాస్ మరియు అండమాన్ లో ఈ నెల 29 వ తేదీ న రిలీజ్ అవుతుంది.

# హను-మాన్‌లో కోటి పాత్రకు రవితేజ డబ్బింగ్



హనుమంతుడిని వానర రూపంలో కొలుస్తారు. హిందువులు, వానరములను దేవతలుగా భావించి పూజిస్తారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్లో మొదటి సినిమా అయిన మోస్ట్ ఎవెయిటింగ్ మూవీ 'హను-మాన్'లో వానరం యొక్క ప్రత్యేక పాత్ర ఉంది. 'హను-మాన్'లో వానరం పేరు కోటి, అది సినిమా అంతటా ఉంటుంది. ఈ కీలక పాత్రకు మాస్ మహారాజా రవితేజ తన వాయిస్ ని అందించారు. కోటి పాత్రకు రవితేజ డబ్బింగ్ చెప్పారు. సాధారణంగా, వానరములు వాటి చంచలమైన స్వభావం, చమత్కారమైన చర్యలు, అత్యంత శక్తికి ప్రసిద్ధి చెందాయి. రవితేజ వాయిస్తో పాత్ర మరింత హ్యూమర్స్, ఎనర్జిటిక్గా ఉండబోతోంది.
తేజ సజ్జ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి రవితేజ సపోర్ట్ బిగ్ బెనిఫిట్. నిజానికి చిన్న, మీడియం రేంజ్ సినిమాలకు సపోర్ట్ చేసేందుకు ఎప్పుడూ ముందుంటారు రవితేజ. మాస్ మహారాజా రవితేజ సపోర్ట్కు హను-మాన్ టీమ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. అఖండ భారత్లోని ఇతిహాసం నుండి ప్రేరణ పొందిన హను-మాన్ ఫస్ట్ ఇండియన్ సూపర్ హీరో చిత్రం. అంజనాద్రి అనే ఫాంటసీ లోకం నేపథ్యంలో కథ సాగుతుంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్కి అన్ని భాషల్లో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.
ఈ చిత్రంలో అమృతా అయ్యర్ కథానాయికగా, వినయ్ రాయ్ ప్రతినాయకుడిగా నటించగా, సముద్రఖని, వరలక్ష్మి శరత్కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.
ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందించారు. ఈ మాగ్నమ్ ఓపస్కి సినిమాటోగ్రఫీ శివేంద్ర.
ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర తంగాల. హను-మాన్ జనవరి 12న సంక్రాంతికి తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ విడుదల కానుంది.

# సల్మాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



స్టార్ హీరోలు ఇతర హీరోల పుట్టిన రోజు లేదా ఏదైనా ప్రత్యేక సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ ట్వీట్ చేయడం లేదా మరో రకంగా స్పందించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. తాజాగా టాలీవుడ్ సీనియర్ స్టార్ వెంకటేష్ ట్విట్టర్ ద్వారా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. విక్టరీ వెంకటేష్ మరియు సల్మాన్ ఖాన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధం తోనే గతంలో సల్మాన్ సినిమా లో వెంకటేష్ కీలక పాత్రలో నటించిన విషయం తెల్సిందే. ఆ సమయంలోనే ఇద్దరి మధ్య మరింత స్నేహం పెరిగింది అనడంలో సందేహం లేదు. నేడు సల్మాన్ ఖాన్ పుట్టిన రోజు. ఈ నేపథ్యం లో వెంకటేష్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ... హ్యాపీ బర్త్ డే మేరా భాయ్, మేరి జాన్ అంటూ ట్వీట్ చేశాడు. అంతే కాకుండా సల్మాన్ ఖాన్ ను ఆలింగనం చేసుకున్న ఫోటోను కూడా షేర్ చేసి తన ఫ్యాన్స్ తో పాటు సల్లూ భాయ్ ఫ్యాన్స్ కి కన్నుల విందు చేశాడు. ఇక వెంకటేష్ సైంధవ్ సినిమా విషయానికి వస్తే సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన సైంధవ్ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి.

# బబుల్గమ్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ అందరినీ అలరిస్తుంది



ట్యాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్గమ్'. మానస చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేశారు కదా.. బబుల్గమ్ లాంటి న్యూ ఏజ్ లవ్ స్టోరీ చేయడం ఎలా అనిపించింది ?చాలా ఎంజాయ్ చేశాను. నిజానికి ఇలాంటి ప్రేమకథలు, మాస్, కామెడీ, హ్యూమర్ వున్న చిత్రాలు చేయడానికి ఇష్టపడతాను. ఇప్పటివరకూ ఇచ్చింది ఇచ్చేశాను.. ఇకపై నన్ను నేను కొత్తగా ఆవిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను అని ప్రీరిలీజ్ ఈవెంట్ లో కూడా చెప్పాను. అది బబుల్గమ్ తో మొదలైయింది. ఇందులో హీరో డీజే కదా.. అలాంటి మ్యూజిక్ కోసం ప్రత్యేకంగా కసరత్తులు చేశారా? చిన్నప్పటి నుంచి చాలా ఎలక్ట్రానిక్ మ్యూజిక్ విన్నాను. నేను గిటారిస్ట్ ని. నా ఫ్రెండ్స్ అందరూ దాదావు డిజేలు. ఎలక్ట్రానిక్ మ్యూజిక్ లోనే చాలా లేయర్స్ వుంటాయి. వాటిపై చిన్నప్పటి నుంచి పరిశీలన వుంది. అయితే ఇప్పుడీ చిత్రంలో అలాంటి మ్యూజిక్ ఇచ్చే ఛాన్స్ వచ్చింది. క్యారెక్టర్ కు తగ్గట్టుగా మ్యూజిక్ చేయడం జరిగింది. ఎలక్ట్రానిక్ మ్యూజిక్ లో లిరిక్స్ ని ఎలివేట్ చేయడం సవాల్ తో కూడుకున్న పని కదా ? నిజమే. లిరిక్స్ ఎప్పిల్ గా చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. ట్యూన్ కంటే లిరిక్స్ ముఖ్యమని నమ్ముతాను. రవికాంత్ సింగర్ కూడా. ఇందులో ఈజీ పీజీ పాటని తనే రాశాడు, క్షణంలో తను రాసిన పాటకు ఇంటర్నేషనల్ అవార్డ్ కూడా వచ్చింది. తనకీ మ్యూజిక్ వచ్చు. ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నాం. దర్శకుడు రవికాంత్ గారితో మీకున్న అనుబంధం గురించి ?రవికాంత్ స్కూల్ డేస్ నుంచి తెలుసు. తన షార్ట్ ఫిలిమ్స్ కి నేనే మ్యూజిక్ చేశాను. క్షణం చేసినప్పుడు తనలో ప్రతిభ మరింతగా తెలిసింది. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది. అలాగే మా కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా కృష్ణ అండ్ లీలా కూడా మంచి విజయం సాధించింది. ఆ సినిమా ఓటీటీ లో విడుదలైనప్పటికీ మ్యూజిక్ కి చాలా పేరొచ్చింది. ఇప్పుడు బబుల్గమ్ లో కూడా అద్భుతమైన మ్యూజిక్ కుదిరింది.
రోషన్ కనకాల వర్కింగ్ స్టయిల్ ఎలా వుంది ? రోషన్ చాలా డెడికేటెడ్, హంబుల్. తనలో చాలా ప్రతిభ వుంది. మంచి నటుడు, డ్యాన్సర్ కూడా. ఎమోషన్స్ ని చాలా చక్కగా పలికించాడు. తను డబ్బింగ్ చెప్పిన తీరు కూడా అద్భుతంగా వుంది.
చాలా విజయవంతమైన చిత్రాలు చేశారు కదా.. ఈ సక్సెస్ ఎలా ఎంజాయ్ చేస్తారు. ఆనందంగా వుంటాను. ప్రత్యేకంగా ఎంజాయ్ చేసే సమయం వుండదు. పని చేయడమే మన చేతిలో వుంది కానీ జయపజయాలు గురించి పట్టించుకోకూడదనే మనస్తత్వంతో వుంటాను. బబుల్గమ్ చూసే వుంటారు కదా...ఎలా అనిపించింది.
చాలా నచ్చింది. ఇప్పటివరకూ చూసిన మిగతా వారు కూడా చాలా ఇష్టపడ్డారు. మ్యూజిక్ పరంగా ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్, పాటలని ని చాలా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా రోషన్ ఎక్స్ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ కి ఫిదా అయ్యారు. బబుల్గమ్ ప్రొడక్షన్ హౌస్ గురించి ? నిర్మాతలు చాలా సపోర్ట్ చేసారు. కావాల్సిన ప్రతిది ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు. చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. దేనికి వెనకాడలేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సంగీతాన్ని చేసుకున్న వీలున్న ఈ యుగంలో ఒక రియల్ టైమ్ కంపోజర్ కి అది ప్రమాదమా ? ఉపయోగమా ? ప్రతి రంగం అడ్వాన్స్ అవుతూనే వుంటుంది. ఎప్పటికప్పుడు టెక్నాలజీ పెరుగుతుంది. అయితే ఎంత ఏఐ అడ్వాన్స్ అయినప్పటికీ ఎమోషన్ కనెక్ట్ చేయా లంటే హ్యూమన్ టచ్ వుండాల్సిందే. పర్సనల్ కనెక్షన్ హ్యూమన్ టచ్ తోనే సాధ్యపడుతుందని నమ్ముతాను. కొత్తగా చేస్తున్న సినిమాలు ? సత్యభామ కి చేస్తున్నాను. గూఢచారి 2 స్టార్ట్ అవుతుంది.

## రెడ్ డ్రెస్‌లో జాన్వీ కపూర్..

# హాట్నెస్ ఓవర్ లోడెడ్



బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ లేటెస్ట్ ఫోటోషూట్ చేసింది. ఈ డ్రెస్లో హాట్నెస్ కాస్త ఓవర్ లోడ్ చేసింది. జాన్వీ కపూర్ ఇంటర్నెట్లో హాట్నెస్తో మరోసారి హీట్ పెంచింది. తాజాగా రెడ్ కలర్ డ్రెస్లో హాట్ ఫోటో షూట్ చేసింది. రెడ్ అండ్ వెట్ థీమ్తో ఈ ఫోటోషూట్లో సూపర్ హాట్ ఫోజులిచ్చింది. వాటిని ఇన్స్టాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకు అభిమానులు ఫైర్ ఎమోజీలు కామెంట్స్ చేస్తున్నారు. అంటూ ఈ ఫోటోలకు క్యాప్షన్ పెట్టింది. ఇలా పోస్ట్ చేసిందో లేదో లైక్ల వర్షం కురిపిస్తున్నారు అభిమానులు. శ్రీదేవి, బోనీ కపూర్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది జాన్వీ కపూర్. దఢక్ సినిమాతో బాలీవుడ్లో పరిచయమైంది. తర్వాత కథకు తగిన పాత్రలు ఎంచుకుంటూ.. అందంతో పాటు, నటనతో కూడా అభిమానులను సంపాదించుకుంది. ప్రస్తుతం తెలుగులోకి వచ్చేందుకు సిద్ధమవుతుంది. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవరలో హీరోయిన్గా నటిస్తుంది.

# జనవరి 5న రాఘవ రెడ్డి విడుదల



శివ కంఠమనేని హీరోగా రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం రాఘవ రెడ్డి. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యూజిక్ బ్యానర్పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో శంకర్ రావ్, .రాంబాబు యాదవ్, .వెంకటేశ్వర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీ జనవరి 5న విడుదల కాబోతోంది. ఈ మేరకు చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చి రిలీజ్ డేట్ను ప్రకటించింది. అనంతరం మీడియాతో ముచ్చటించారు. ఈ ఈవెంట్లో నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. చెన్నై నుంచి హైద్రాబాద్కు ఇండస్ట్రీ షిఫ్ట్ అవుతున్న టైంలో వెంకటేశ్వరరావు ఎంతో సహకరించారు. ఆ తరువాత రియల్ ఎస్టేట్లోకి వెళ్లారు. శంకర్ రావ్, రాంబాబు యాదవ్, వెంకటేశ్వర్ రావు అందరూ కలిసి తీసిన చిత్రం రాఘవరెడ్డి. ఇందులో అన్ని రకాల అంశాలు, ఎమోషన్స్ కనిపిస్తున్నాయి. బాలకృష్ణ తీసిన సింహా టైపులో అనిపించింది. ఎంతో గ్రాండియర్గా కనిపించింది. బాలకృష్ణ బాల గోపాలుడు చిత్రంలో కళ్యాణ్ రామ్, రాశి ఇద్దరూ చైల్డ్ ఆర్టిస్టులుగా నటించారు. కళ్యాణ్ రామ్ డెవిల్ ఈ వారం వస్తోంది. వచ్చే వారం రాశి నటించిన రాఘవ రెడ్డి వస్తోంది. అన్ని జానర్లలతో అద్భుతమైన సినిమాలు తీయగల సత్తా సంజీవ్ మేగోటి గారికి ఉంది. శివ కంఠమనేని ఫిట్ నెస్ కోసం చాలా కష్టపడుతుంటారు. సినిమా పట్ల ఆయనకు ఎంతో ప్యాషన్ ఉంది. డబ్బు కోసం ఎప్పుడూ కూడా ఆయన సినిమాలు చేయలేదు. చిన్న చిత్రాల వల్లే ఇండస్ట్రీ బతుకుతోంది. ఇలాంటి చిన్న సినిమాలుంటేనే ఇండస్ట్రీలో నిలబడుతుంది. మీడియా సైతం ఇలాంటి చిన్న మూవీస్ను సహకరించాలి. ఇండస్ట్రీని బతికించుకునేందుకు ఇలాంటి చిత్రాలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. శివ కంఠమనేని మాట్లాడుతూ.. రాఘవరెడ్డి నాకు నాలుగో చిత్రం. ఇందులో రాశీ గారిది ఒక ట్రాక్. నందితా శ్వేతది ఇంకో ట్రాక్. మూడు ట్రాకులు అద్భుతంగా వచ్చాయి. కామెడీ ట్రాక్ కూడా బాగా వచ్చింది. ఇంటర్వెల్ సీన్ అందరికీ నచ్చుతుంది. క్లైమాక్స్ సీన్ ఎమోషనల్గా టచ్ అవుతుంది. అందరూ కంటతడి పెడతారు. నందితా శ్వేతా చాలా చక్కగా నటించారు. మిగతా ఆర్టిస్టులు కూడా అద్భుతంగా నటించారు. రాఘవరెడ్డితో మంచి ప్రశంసలతో పాటు లాభాలు కూడా వస్తాయి. జనవరి 5న రాబోతోన్న మా చిత్రాన్ని ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. రాశి మాట్లాడుతూ.. హీరోయిన్గా నేను ఇది వరకు ఎన్నో చిత్రాలు చేశాను. ఈ కథ చెప్పిన వెంటనే నేను ఓకే చెప్పాను. చాలా వేరియేషన్స్ ఈ పాత్రలో ఉంటాయి. తల్లిగా ఈ పాత్ర నాకు చాలా కొత్తగా అనిపించింది. కూతురే ప్రపంచంగా బతికే ఆ పాత్ర నాకు చాలా నచ్చింది. నేను ఇందులో ఫుల్ సీరియస్ మోడ్లోనే ఉంటాను. శివ కంఠమనేని గారు సెట్స్ మీద ఎంతో కూల్గా ఉంటారు. జనవరి 5న మా చిత్రం రాబోతోంది. సక్సెస్ మీట్లో మళ్లీ కలుద్దామని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.